ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★★

Regd: A-394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

పుల్‌సూటు అనారకలీచీరలు, సాదా చీరలు, పార్కస్కిన్స్, నైలాన్ డెక్రాన్ మొదలైన దుస్తులన్ని సంతృప్తికరంగా డ్రైక్లీన్ డయింగ్ రాత్రింగ్ నైపుణ్యంతో చేయబడి ఒప్పుకున్న సమయానికి ఇవ్వబడును.
Estd. 1939
A-1 Dry-Cleaners
KINGSWAY Phone No. 74840 MARREDPALLY Phone No. 74715
డ్రైక్లీనింగ్‌లో 23 సంవత్సరాల నుండి సిద్ధహస్తులు.

సంపుటి: 1 సంచిక: 320 :: సికిందరాబాద్, 24-8-1961 గురువారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

పంజాబీసుబాసమస్యపై ప్రధానినెహ్రూ-సంత్ ఫతేసింగ్ చర్చలు

ప్రశాంత, సుహృద్భావ వాతావరణంలో సాఫీగా తొలి సంప్రదింపులు జరిగినట్లు వెల్లడి

పరిష్కారం కుదిరేవాక తారాసింగ్ దీక్షా విరమణ జరగబోదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రధాని నెహ్రూ పిలుపుపై ఎలాంటి షరతులు విధించకుండా ఆయనతో చర్చలు జరుపుటకు అకాలీదళం తాత్కాలిక అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ ఈ సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు.

హుటాహుటీ చర్చలు

ఫతేసింగ్ ఢిల్లీకి వచ్చేరావడంతోనే రాజధాని నగరంలో రాజకీయ సంచలనం జాస్తయింది ఈ రాత్రి గం7-30లకు సంత్ ఫతేసింగ్ ప్రధాని నెహ్రూను కలుసుకొని వారితో 50 నిముషాలపేపు ప్రాథమిక చర్చలు జరిపారు

ప్రధానితో సంత్‌జీ చర్చలు జరుపుటకు నెహ్రూ ఐనకు చేరుకునే ముందు, పాటియాలా మహారాజా, పండిట్ మౌళీచంద్రశర్మ గారలు ప్రధాని ఇంటికి వెళ్ళి వారితో 20 నిముషాలు పేపు సంప్రదించారు. వారిచర్చల అనంతరమే సంత్‌జీ ప్రధానితో చర్చలకు బయలుదేరారు

ఈ ఉదయమే ఢిల్లీ నుంచి భారత విమాన దళంవారి ప్రత్యేక విమానం పండిట్ మౌళీ చంద్రశర్మ, సర్దార్ గురుదయాళ్‌సింగ్ ఢిల్లాన్, పేట్ రామనాదన్‌గారలు ఢిల్లీనుండి అమృతసర్ వెళ్ళి అక్కడ సంత్ ఫతేసింగ్‌తోను యితర అకాలీనాయకులతోను తొలి చర్చలు జరిపిన ఫలితంగా, సంత్ ఫతేసింగ్ ఢిల్లీకి అదే విమానంలో బయలుదేరారు

ఫతేసింగ్ వెంట అకాలీ దళ న్యాయనలహాదారు సర్దార్ గురుముఖ్ సింగ్ కూడా ఉన్నారు.

పాలం విమానాశ్రయంవద్ద వారికి పాటియాలా మహారాజా స్వాగతం యిచ్చారు.

ఇంతకుముందే చర్చలకు అంగీకరించి, 25తేది నిర్ణయించుకున్నారు కానీ యింతలో విమాన దళంవారి డకోటా విమానం ఏర్పాటు కావటం వల్లకార్యక్రమమంతా మార్చుకొని ఈ స్వాయంత్రమే ఫతేసింగ్ ఢిల్లీకి చేరుకున్నారు.

విమానాశ్రయంవద్ద విలేఖరులతో మాట్లాడుతూ నెహ్రూతో, జరిపే చర్చల విషయంలో అకాలీదళం తనపై ఎలాంటి పరిమితులు షరతులు విధించలేదని వివరించారు సంత్ ఫతేసింగ్ ఢిల్లీలో వాటియాలా మహారాజా అతిథులుగా వుంటున్నారు

ప్రధాని నెహ్రూ యథేచ్ఛగా అరమరలు లేకుండా యిష్టాగోష్ఠి చర్చలు జరుపుటకు సంసిద్ధతను వెలిబుచ్చినందున, ఫతేసింగ్ ఢిల్లీకి బయలుదేరినట్లు అకాలీదళ విపరణకర్త తెల్పారు.

చర్చల సరళి

ప్రధాని బసలోనించి బయటకు రావడంతోనే 50 మంది పత్రికాప్రతినిధులు శ్రీ ఫతేసింగ్ కారును చుట్టుముట్టారు.

విలేఖరుల ప్రశ్నలకు జవాబు చెబుతూ "నేటితొలిచర్చలు అత్యంత స్నేహాంత, సుహృద్భావ వాతావరణంలో జరిగాయని" వివరించారు.

తిరిగి శ్రీ నెహ్రూతో మీ రెప్పుడు కలుసుకుంటారు అని అడుగగా, ఏలు చూచుకొని రేపే గా నీ, రెండుమూడుగాని సంభాషణలు కొనసాగించుటకు ప్రధాని కబురుపెడతారని తెల్పారు.

తారాసింగ్ దీక్షవిరమణ విషయమై అడుగగా సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారమార్గం లభించనిదే తారాసింగ్ దీక్ష విరమణ జరిగే ప్రసక్తిలేదని స్పష్టీకరించారు.

మరో ప్రశ్నకు జవాబుస్వరంలో శ్రీ నరసింగ్, అకాలీ న్యాయ నలహాదారు గురుముఖ్‌సింగ్ లిరువురూ ఒకసారిగా జవాబుచెబుతూ "మేము పర్వదా ఆశావాదులం. సంభాషణలు యింకా సమాప్తం కాలేదు" అన్నారు.

తారాసింగ్ పరిస్థితి అమితాందోళనకరం

అమృతసర్, ఆగస్టు 28

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉన్నదనీ, పరిస్థితియే మూర్ఛం వెనుకాడినా ప్రమాదకరంగా పరిణమించ వచ్చుననీ, ఈ సాయంత్రం అయన్ను పరీక్షించిన వైద్యులు ప్రకటించారు

ఈ దీక్ష తొమ్మిది రోజులలోను, యిప్పటికి మొత్తం 16 పౌనులు తూకం తగ్గారు.

కల్నల్ భట్టాచార్యకు న్యాయ సహాయం

లోకసభలో ప్రశ్నల పరంపర

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ప్రస్తుతం పాకిస్తాన్‌లో సైనిక న్యాయస్థానంచేత విచారింపబడుతున్న లిఫ్టినెంట్ కల్నల్ భట్టాచార్యకు సంబంధించి గత 16 వ తేదీనాడు ప్రధాని నెహ్రూ తెలియచేసిన సమాచారాంలో దొర్లిన కొన్ని పొరపాట్లను సవరిస్తూ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ అందజేసిన సమాచారాన్ని పురస్కరించుకొని లోకసభలో నేడు సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

ప్రధాని నెహ్రూ అనాడు కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పినట్టుగా భట్టాచార్య పదవీ విరమణ చేసిన పైనికోద్యోగి వేతన ఉద్యోగంలో ఉన్న వ్యక్తేనని శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు వెంటనే ప్రతిపక్ష సభ్యులు అలాగైనట్లయితే ఆయన తరపున వాదించడానికి ప్రభుత్వం న్యాయ సహాయం ఎందుకు చేయటంలేదని ప్రశ్నించారు.

కల్నల్ భట్టాచార్యను భారతభూభాగం లో నుంచి అక్రమంగాను చట్టవిరుద్ధంగాను, ఎత్తుకొని పోయారని ఆయనపై విచారణ జరిపే అధికారం పాకిస్తాన్‌కు లేదనీ భారత ప్రభుత్వం వాదమని శ్రీమతి మీనన్ పునరుద్ఘాటించారు.

భారతీయ చలన చిత్రాలపై నిషేధం

5ఏళ్లు పాటేనా విధించాలని పాకిస్తాన్ చలనచిత్ర పరిశీలక సంఘ సిఫార్సు

కరాచి, ఆగస్టు 28

పక్షనీసం ఐదు సంవత్సరాల పాటేనా భారతీయ చలన చిత్రాలను నిషేధించాలని "పాకిస్తాన్ చలన చిత్ర పరిశీలక సంఘం" సిఫార్సు చేసింది.

శైశవావస్థలో వున్న పాకిస్తానీ చలన చిత్ర పరిశ్రమకు రక్షణలు కల్పించడం ఎంతైన అవసరమని ఆ సంఘం సిఫార్సు చేసిందట సంఘంలో మొత్తం 9 మంది సభ్యులున్నారు

అనేక పురాతన భారతీయ చలన చిత్రాలను పశ్చిమ పాకిస్తాన్‌లోని 600 సినిమాహాల్స్‌లోనూ ప్రదర్శిస్తున్నారు చలన చిత్రాల దిగుమతి గురించి భారత-పాకిస్తాన్ దేశాలు 1955 లో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి 1957 లో మరోఒప్పందం కుదిరింది ఈ ఒప్పందం ప్రకారం వది ఉం చలన చిత్రాలను 7 ఇ.. లీ చలన చిత్రాలను దిగుమతి చేసుకోడానికి అనుమతి లభించింది ప్రస్తుతం అటులో వున్న ఒప్పందంపై 1960 లో సంతకాలు జేశారు.

పంజాబు - పాకిస్తాన్ సరిహద్దు

న్యూఢిల్లీ ఆగస్టు 28

పంజాబు పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దును ఖచ్చితంగా నిర్ణయించేందుకు రాబోయేసమావేశం 31గంటలకు అంతా పాకిస్తాన్‌పనుచేశం ప్రారంభమైంది.

రోజూ 650 టన్నుల చమురు ఉత్పత్తి

లోకసభలో శ్రీ మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

అంకాలేశ్వర్ ప్రాంతంలో ఇంత వరకూ త్రవ్విన నూనెబావులనుంది రోజూ 650 టన్నుల చమురును ఉత్పత్తి చేయవచ్చునని కేంద్రగనుల చమురుశాఖల మంత్రి శ్రీ కె.డి. మాలవీయ లోకసభలో నేడు తెలియచేశారు.

గుప్త మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం ఓటమి

లక్నో, ఆగస్టు 28

గుప్త మంత్రివర్గంపై ప్రజాపక్షాలవారు నేడు ఉత్తర ప్రదేశ్ విధాన సభలో విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించారు. 291-90 ఓట్లతో విశ్వాస రాహిత్య తీర్మానం వీగి పోయింది.

నగరపాలక సంఘ అధ్యక్షుడుగా శ్రీరామమూర్తినాయుడు ఎన్నిక

డిప్యూటీ మేయర్‌గా శ్రీ వెంకటేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23

హైదరాబాదు నగరపాలక సంఘ అధ్యక్షులుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీరామమూర్తి నాయుడు నేడు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

డిప్యూటీ మేయరుగా కాంగ్రెస్ ప్రతినిధి శ్రీ యం వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఎన్నుకొనేందుకు యీ సాయంత్రం గం 4 లకు నగరపాలక సంఘ సర్వసభ్యసమావేశం కార్పొరేషన్‌హాలులో జరిగింది.

మేయర్ పదవికి శ్రీ శ్యామారావు రామమూర్తి నాయుడుగారి పేరు ప్రతిపాదించగా, శ్రీ జమాల్ అహ్మద్ లక్ష్మీనారాయణ గారి పేరు ప్రతిపాదించారు కాని శ్రీ లక్ష్మీనారాయణ తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నందున శ్రీరామమూర్తి నాయుడు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ యం. నరసింగరావు రామమూర్తి నాయుడుచే 'మేయర్ దుస్తులు' తొడిగించారు. రామమూర్తి నాయుడు ఎన్నిక కావటంతోనే యీ మేయర్ ఎన్నిక నిర్వహించిన మాజీ మేయర్ శ్రీ దుసాజీ అధ్యక్ష స్థానం ఖాళీ చేశారు. రామమూర్తి నాయుడు అధ్యక్ష పీఠం అలంకరించారు.

రామమూర్తి నాయుడు ఎన్నిక యైనదన్న వార్త టెలిఫోన్‌లో విన డంతోనే మున్సిపల్ వ్యవహారాల మంత్రి తాను స్వయంగా కొత్త మేయర్‌చే అధికార దుస్తులు తొడిగించ దలచినట్లు తెలిపినందున, వారి రాకకోసం నిరీక్షిస్తూ కొంత సేపు కార్పొరేషన్ సమావేశంలో కార్యక్రమం అంతా నిలిపివుంచారు

మేయర్‌గా ఎన్నికైన శ్రీ రామమూర్తి నాయుడు సభ్యులకు వందనము లర్పిస్తూ పదుములు విరగగొటి పన్ను భారం తగదని, అక్రమాయి పన్ను ఒక్క హైదరాబాద్‌లోనే ఉండటంవల్ల ఇక్కడ వర్తక, వ్యాపారాలకు నష్టముగ పరిణమించ వచ్చుననీ అన్నారు.

జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులకు ఆర్థికసహాయం యిస్తున్నట్లే కార్పొరేషనుకు గూడా ప్రభుత్వం సహాయపడదగు నన్నారు.

జంట నగరాలలో లఘు పరిశ్రమల స్థాపనకు పన్నులు సంమాలపై ఆధారపడక, కార్పొరేషన్‌కు ఆర్థికసహాయం చేసి పెట్టుబడి లభింపజేసి నిరుద్యోగ నివారణకు కొత్త పరిశ్రమలు నెలకొల్పుటకు తోడ్పడాలని శ్రీ నాయుడు నూచించారు.

(మిగతా 3 వ పేజీలో)

నెహ్రూ తర్వాత ఎవరు?

శ్రీ శ్రీ ప్రకాశ్ పరిష్కారం

బొంబాయి ఆగస్టు 28

నెహ్రూ తర్వాత అధ్యక్షత వహించేదెవరు? అనే ప్రశ్న చాలా కాలంగా వినవస్తున్నది. దీనిమీద తర్జన భర్జనలూ జరుగుతున్నాయి నన్నడిగితే నేను ఒక్కటే చెప్పదలుచుకున్నాను

అడిగిన వారిని నిలబెట్టి "నువ్వే ఎందుకు కాకూడదు"? అనే సమాధానమే యిస్తానని ఇక్కడ భారతీయ విద్యా భవన్ నిర్వహిస్తున్న పత్రికారచయితల కళాశాలలో ప్రవంగిస్తూ మహారాష్ట్ర గవర్నరు శ్రీప్రకాశ అన్నారు.

అధిక ధరల పట్లు నిరసనోద్యమం

బెంగాల్ కమ్యూనిస్టుల నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 28

నిత్యావసర వస్తువుల అధిక ధరలకు నిరసనగా మాను పక్షాల సహాయంతో శక్తివంతమైన ఉద్యమాన్ని ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఈ ఉద్యమంలో నమ్మేలు, ప్రదర్శనలు కూడా జరపాలని ఈ కార్యవర్గం నిర్ణయించింది.

బెర్లిన్ సరిహద్దుపై మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు

బెర్లిన్, ఆగస్టు 28

తూర్పు, పశ్చిమ బెర్లిన్, మధ్య రాకపోకలపై నిర్బంధాలను తూర్పు జర్మనీ అంతరంగిక శాఖ నిన్నరాత్రి మరింత కట్టుదిట్టం చేసినది.

ఇక మీదట కాలిన డకనతూర్పు బెర్లిన్‌కువచ్చే పశ్చిమ బెర్లిన్ పౌరులు కూడా ప్యాసులు తీసుకోవలసి ఉంటుంది పశ్చిమ బెర్లిన్ పౌరులకు, పశ్చిమ జర్మనీ పౌరులకు, దాత్య, తదితర విదేశ వర్తకులకు వేర్వేరు మార్గాలు కేటాయించారు.

అమెరికాచే రేంజర్ రోదసీనౌక ప్రయోగం

చంద్రుని అభిముఖంగా సాగక భూపరిభ్రమణం చేస్తున్నదట

కానవెరాల్ అగ్రం, ఆగస్టు 28

సుదీర్ఘ యానం చేయగలిగిన రోదసీనౌక "రేంజర్ ఒకటి"ని అమెరికా నేడు ప్రయోగించింది. చంద్రమండలం అభిముఖంగా 685000 మైళ్ళు పోవలసిన ఈ రోదసి నౌక కక్ష్యలో ప్రవేశించి భూ పరిభ్రమణం చేస్తున్నది.

రోదసీ నౌక, "ఎగెనా" రాకెట్ రెండూ విడివడక పోవడమే ఇందుకు కారణమని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

హైదరాబాదు ఆగస్టు 28

సంయుక్తమండలి విపారసులను అనులు జరపాలని కోరుతూ జీవిత భీమాసంస్థనిబ్బంది తీర్మానించారు

మిత్రరాజ్యాల సంప్రదింపులు

వాషింగ్టన్, ఆగస్టు 28

బెర్లిన్ సమస్య పై ప్రాథమిక రాయబారాలు ప్రారంభించే విషయమై మిత్రరాజ్యాలమధ్య చర్చలు జరుగుతున్నాయని, సమయం వచ్చినప్పుడు సోవియట్ యూనియన్‌తో చర్చలు ప్రారంభించ బడగలవని అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్ నిన్న ఇక్కడ విలేకరులతో అన్నారు

అయితే ఈ చర్చలు ఎప్పుడు జరుగుతాయనే విషయంలో ఆయన నేమీ చెప్పలేదు.

సంప్రదింపులకు అంగీకరించగలమని మాస్కోనుంచి హామీ ఏమైనా లభించినదా అన్న ప్రశ్నకు ఆయన ఇది కేవలం ఊహేనని ఏదేమైనప్పటికి బాధ్యతగల ఏ ప్రభుత్వం కూడా చర్చలు కొనసాగించకుండానే బెర్లిన్ సమస్య మరీ తీవ్రంగా పరిణమించదనిస్తారని అనుకోవటం లేదని అన్నారు

పాశ్చిమ దేశాలమధ్య ఇటీవల జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను బట్టి ఉభయ దేశాల మధ్య విభేదాలు ఏ విధంగా ఉన్నది వెల్లడైనదని ఆయన అన్నారు

సోవియట్ యూనియన్‌తో సంప్రదింపులు సాగించటానికి పశ్చిమ దేశాలు ప్రయత్నించటాన్ని ఫ్రాన్స్ వ్యతిరేకించగలదన్న ప్రశ్నకు రస్క్ ఊహా జనితమైన ప్రశ్నలకున మాధానం ఇవ్వదలచుకో లేదని అన్నారు.

కావేరి వరదల్లో కోటి రూపాయల ఆస్తి ధ్వంసం

మదరాసు, ఆగస్టు 28

కావేరీ వరదల వలన మద్రాసు రాష్ట్రంలో రు. 1 కోటికి పైగా విలువచేసే ఆస్తి ధ్వంసమై పోయి వుంటుందని అంచనా వేశారు. ఈ విషయాన్ని మదరాసు రాష్ట్ర విధాన సభలో వర్క్స్ మంత్రి శ్రీ కక్కన్ ప్రకటించారు.

కావేరీ, దాని ఉపనదులకు వచ్చిన వరదల వలన జననష్టం ఏమీ కలుగ లేదని స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా శ్రీ కక్కన్ తెలియ జేశారు. 6 పశువులు మట్టుకు వరదనీటిలో కొట్టుకు పోయాయన్నారు.

వరదల పరిస్థితిపై లోకసభలో చర్చ

వచ్చేవారం సంభవం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

వివిధ రాష్ట్రాలలోని వరదల పరిస్థితిని గురించి రాజధాని నగరంలో వరదల పరిస్థితిని గురించి వచ్చే వారంలో చర్చలు జరుగుతాయి.

రోహటాక్ జిల్లాలో 200 గ్రామాలు జలమయం

రోహటాక్, ఆగస్టు 28

సెప్టెంబర్ 6, 8 తేదీలలో గండ్లు పడటంలో రోహటాక్ పట్టణంచుట్టు పట్ల ప్రాంతాలన్నీ జలమయమై పోయాయి. జిల్లాలో మొత్తం 200 గ్రామాలు జలమయమై పోయాయి

యమునానది వరదనీరు జాక్లజంధూర్, మేమార్‌పూర్, కిటలసుత్వంసం చేసింది. వరదనీరు మేమార్ పూర్‌గ్రామం అభిముఖంగా ప్రవహిస్తున్నది. మేమార్‌పూర్ గ్రామస్థులు నూనె పేటను వదలి పోయారు

ఉత్తరప్రదేశ్‌లో వరదనిరోధక పథకాలు

లక్నో, ఆగస్టు 28

ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం మూడవ పంచవర్ష ప్రణాళికలో వరద నిరోధక పథకాలకు రు. 57,300000 లను కేటాయించింది ఈ మొత్తంలోనే మురికి నీటి కాలువల దుస్థితిని కూడా కొంత తగ్గించవలసింది.

తిరిగి మహోన్నత రాజ్యంగా జర్మనీ అవతరణ

డాక్టర్ అడినోవర్ ఆశాభావం

బెర్లిన్, ఆగస్టు 28

"మనమంతా సిగ్గుపడదగిన జర్మనీ విభజన మనల్ని ఏకంచేసి పశ్చిమ జర్మనీ నిర్మాణానికి దోహదం చేయగలదని" పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడినోవర్ అన్నారు.

బెర్లిన్ సందర్శన సందర్భంలో డాక్టర్ అడినోవర్ ప్రజలను దేశించి ప్రసంగిస్తూ జర్మనీ రాజకీయంగా, నైతికంగా మహోన్నత రాజ్యంగా తయారయ్యేందుకు ప్రజలు యత్నించాలన్నారు.

బెర్లిన్ నగరంలో బాటల కిరువైపులా నిలాది ప్రజ నిలచి చాన్సలర్‌కు హార్ధ్యాలు జేశారు.

మూడు జోన్ నుండి పశ్చిమ జర్మనీ వారు డాక్టర్ అడినోవర్ పర్యటనను టెలివిజన్ చిత్రంగా తయారుచేశారు.

దాదానగర్ హవేలీలకు ప్రాతినిధ్యం

బిల్లును లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

దాద్రా నగర్ హవేలీలకు పార్లమెంటులో ప్రాతినిధ్యంకల్పించే వాటి పరిపాలనకు ఏర్పాట్లను సూచించే బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

భారతశాస్త్రజ్ఞులచే జయప్రదంగా చోదితాస్త్రాల ప్రయోగం

రాజ్యసభలో ప్రధానినెహ్రూ వెల్లడి

ఏటువంటి అవాంతరాన్నైనా ఎదుర్కొనటానికి సర్వసన్నద్ధంగా వున్నామని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భారత రక్షణశాఖ శాస్త్రజ్ఞులు గత వారంలో ఒక విమానంలో నుంచి మరోవిమానంపైకి విసిరే చోదితాస్త్రాలను విజయవంతంగా ప్రయోగించగలిగారని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

విదేశాంగ వ్యవహారాలపై చర్చకు సమాధానమిస్తున్న సమయంలో ప్రధాని ఈ విషయాన్ని చెప్పారు.

ఎటువంటి అవాంతరాన్నైనా ఎదుర్కొనటానికి దేశం సర్వసన్నద్ధంగా ఉన్నదని, పాకిస్తాన్‌కు అమెరికా వారు అధునిక ఆయుధాలు సరఫరా చేసినందువల్ల ఆందోళన కెందవలసిన అవసరంలేదని నెహ్రూ తెలియజేశారు.

అమెరికా ఆయుధాల సరఫరాల వల్ల సమాజంగా మనకు ఆందోళన కలుగుతుందని, అ పశ్చిమ శక్తులుగా ఉండటంవల్ల అలాకలగటం అవసరం కూడాసరి. అంత మాత్రాన మరీ ఆందోళన చెందవలసిన అవసరమేమీ లేదని ప్రధాని అన్నారు.

ఆందోళన కలగటానికి ఒక కారణం అంశాలున్నాయి. పాకిస్తాన్ బాహాటంగా బాధ్యతారహితంగా ప్రవర్తించి అవకాశము ప్రమాదము ఉన్నదని ఆయన అన్నారు.

ప్రధాని ప్రసంగం విన్న తర్వాత రాజ్య సభ సభ్యులనన్నటిని త్రోసివేసి ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ఆమోదించినది.

నాగాప్రజామహాసభ అధ్యక్షునిపై కొల్పులు

కాల్చిన వ్యక్తి వారి

షిల్లాంగ్, ఆగస్టు 22

నాగాప్రజా మహాసభ అధ్యక్షుడు, తాత్కాలిక సంఘ చైర్మెన్ అయిన డా. ఎ. కె. ఐజాక్‌పై అయిదు బుల్లెట్లు పేల్చి పారిపోయినట్టు నేడు పత్రికలద్వారా ఎవరో పేల్చారు. ఆతనివి జింటకి అన్నత్రికి తీర్చారు.

డాక్టర్ గ్లాయి పోతన అస్పత్రి నుండి తిరిగి వస్తుంతగా, ఒక వ్యక్తి అతనిని అనుసరించాడని. నగరంలోని జనసమ్మర్దమైన మొకోచుంగ్ బజారులోకి రాగానే వెనుకనుండి ఆ వ్యక్తి అతనిపై కాల్చాడాని అధికారులు ప్రకటించారు.

వెంటనే డాక్టర్ గొయిలో బ్రాంచిక్ పోలీసుల శోధన కిరణలు పెట్టారు తాని ఆ వ్యక్తి నడిపించిన కారులోకి పారిపోయాడు. రక్షణ పైనిచేసిన ఆ ఆరవి అంబులాలింపిన కాల్పిన వ్యక్తి వారకలేదు.

పంచాంగం

గురువారం
24 ఆగస్టు, 1961

శ్రీ ప్లవ సం॥ రక్తాక్షి శుద్ధ త్రయోదశి సాయంత్రం 4.9 వరకు, ఉత్తరాషాఢ ఉదయం 10-14 వరకు వర్జ్యం వగలు 1-46 మొదలు 3-11 వరకు.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు మంది. వర్తి నూలు తేజి, మానెదినునులు మంది కొబ్బరి మార్చి, మందీ. వింతపండు, బెల్లం తేజి, ధాన్యాలు అవరాలు మంది.

రైతులకు :- ఇది అన్ని విధాల అనుకూలమైనరోజు, నూతన ప్రారంభములకు, కోతలకు, బావులుత్రవ్వుటకు, మంచిది.

మంచి చెడలు :- వృతి వ్యాపారాలకు, బాకీలు వసూలువరుచుటకు మాత్రం మంచిది శుభకార్యాలోచనలకు, రాజీ పరిష్కారాలకు, డబ్బు లావాదేవీలకు, ప్రయాణాలకు మంచిదికాదు. కలహాలు రావచ్చు.

అదృష్ట సంఖ్యలు :- 2-6-3

ఆంధ్రభూమి

గురువారం 24 ఆగస్టు, 1961

కాంగోలో తిరిగి క్లిష్ట పరిస్థితి

ఆడొలా ప్రధాన మంత్రిగా కాంగో జాతీయ ప్రభుత్వం ఏర్పడినా, కొత్త ప్రభుత్వంతో సహకరిస్తామనికటాంగా నాయకుడు షోంబేవాగ్దానం చేసినా, ఐక్య కాంగో నిర్మాణానికి వుంటున్న ప్రతిబంధకాలు ఏవీ తొలగలేదు. నూతన మంత్రివరానికి కూడా కటాంగా ఒక క్లిష్ట సమన్యగానే వుంటున్నది. అవసరమైతే సైనిక చర్యలు కూడా తీసుకుని కటాంగా వ్యవహారాన్ని పరిష్కరిస్తామని హెచ్చరిక చేసిన కాంగో ప్రధాన మంత్రి ఆడొలా కటాంగా సైన్యాన్ని నిరాయుధం చేయవలసిందని ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తి చేశారు. కటాంగా సైన్యాన్ని నిరాయుధం చేయడం కాంగోలోని సమితి సైన్యానికి సాధ్యంగాక పోవచ్చును. అసలు షోంబే సైన్యాన్ని నిరస్త్రం చేసేందుకు కాంగోలోని సమితి సైన్యానికి అధికారం వున్నదా అనే ప్రశ్న కూడా ఉత్పన్న మౌతున్నది.

అయితే కాంగో ప్రభుత్వ విజ్ఞాపనను పురస్కరించుకుని ఐక్యరాజ్య సమితికి నేడో రేపో శ్రీ ముఖం ఇవ్వనున్నట్లు తెలుస్తున్నది. కటాంగా సైన్యంలో విదేశీ సైనికులు, సైనికోద్యోగులు సుమారు 550 మంది వున్నట్లు తక్షణం వారిని కటాంగానుంచి పంపివేయాలని షోంబేకు సమితి ఆదేశించినా, ఆ ఆదేశాన్ని కటాంగా ప్రభుత్వ పాటించక పోవచ్చును. అలాగే కాంగో కేంద్ర ప్రభుత్వ ఉత్తరువులను పాటించని కటాంగా సైనికులను నిరాయుధం చేయాలనే సమితి ఆదేశాన్ని కూడా షోంబే ప్రభుత్వం కిరసాపరుచుకోక పోవచ్చును.

కటాంగాసైన్యాన్ని నిరాయుధం చేయడానికి సమితి సైనిక చర్యలు తీసుకుంటే యుద్ధం తప్పదు. ఇందువల్ల కాంగో పరిస్థితి తిరిగి మొదటికి రావచ్చును. ఈ పరిస్థితి కటాంగా ప్రభుత్వానికే గాక, కాంగో ప్రభుత్వానికి కూడా ప్రయోజన కరం కాదు. ఆడొలా మంత్రివర్గం షోంబేతో రాజీకి ప్రయత్నం చేయడమే వాంఛనీయం. గిజంగా సహకారం లభించిన తరువాత షోంబే సహకారాన్ని పొందడం అంత కష్టంకాదు. అయితే కటాంగాలో తిరిగి సమితి ప్రమేయం కారణంగా అల్లరులు ప్రారంభమైతే స్థానిక విభిన్నమరికొన్ని ప్రాంతాలు కూడా కేంద్ర ప్రభుత్వంతో సహకరించడానికి నిరాకరింప వచ్చును.

కాంగో నూతన మంత్రివరం ఐకమత్యాన్ని సాధించడానికి, కాంగో విచ్ఛిత్తిని నివారించడానికి పటుదలతోనే గాక రాజనీతిజ్ఞతతోనూ ప్రవర్తింప వలసి వుంటుంది. షోంబే చంచల మనస్తత్వం కటాంగా సమస్యా పరిష్కారానికి తీవ్ర ప్రతిబంధకంగా వుంటున్నది. షోంబేకు ఖచ్చితమైన అభిప్రాయాలు గాని, స్థిరమైన అభిప్రాయాలుగాని లేవు. పరిస్థితులనుబట్టి గాక పరిసరాలను బట్టి వారు ప్రవర్తిస్తూ వుండటం వల్ల కాంగో కొత్త ప్రభుత్వానికి కటాంగా ఒక క్లిష్ట సమస్యగా వుంటున్నా ఇంత వరకూ పరిస్థితి అదుపు తప్పలేదు. ఐక్య రాజ్య సమితి సేనలు కాంగో కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పురస్కరించుకుని, కటాంగా సేనలను నిరాయుధం చేయడానికి పూనుకున్నప్పుడు పరిస్థితులు పూర్తిగా విషమించ వచ్చును. దాదాపు సంవత్సరం కల్లోలంనుంచి బయటపడి ఒక కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోకలిగిన కాంగో వెనక్కు మళ్ళితే భవిష్యత్తు అత్యంత అందోళన కరంగా వుండక తప్పదు. ఐక్యరాజ్య సమితి ఏ చర్యలు తీసుకున్నా, శాంతికి భంగం కలగరాదు.

ఆర్టిసిల్కు నూలు దిగుమతికై దరఖాస్తులు

హైదరాబాద్, ఆగస్టు 23

ఆగస్టు 8 న తేదీన టెక్స్‌టైల్ కమిషనరు జారీ చేసిన ఉత్తర్వు నెం. 3-61 ఎయస్ బి, ననుసరించి భారత ట్రేడింగ్ కార్పొరేషన్‌చే ఇటలీ నుండి దిగుమతి చేసుకొనబడెడు. 150 లక్షల విలువగల ఆర్టిసిల్కు నూలు కొరకై. ఆంధ్రప్రదేశ్ చేనేతశాఖ డైరెక్టర్ దరఖాస్తులు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేతశాఖ డైరెక్టర్ నిర్దేశించిన విధంగా సమర్పించిన ఆర్టిసిల్కు మగ్గాలు గల చేనేత మాస్టర్ వీవర్సు సంఘాలు కోటాలు నిర్ణయించే అడ్వాన్సు వార్థుల కొరకు దరఖాస్తులు పంపుకోవచ్చు. దరఖాస్తు ఫారములు, తదితర వివరాల కొరకు సంఘాలు తమ ప్రాంతంలోని సహకార సంఘాల డివ్యూటి రిజిస్ట్రారును సంప్రదించవలెను. యీ విషయంలో చేనేతశాఖ డైరెక్టర్ చే నేరుగా ఉత్తరాలు ప్రత్యుత్తరాలు జరుపబడవు. దరఖాస్తులను మూడు ప్రతులుగా వ్రాసి తమ ప్రాంతపు సహకార సంఘాల డివ్యూటి రిజిస్ట్రార్ ద్వారా చేనేతశాఖ డైరెక్టర్‌కు 1961 సెప్టెంబరు 4 వ తేదీ లోపున అందునట్లు పంపుకోవలెను. గడువు దాటిన తర్వాత వచ్చు దరఖాస్తులు స్వీకరించబడవు.

భారత విద్యార్థులకు హవాయ్ స్కాలర్‌షిప్పులు

మద్రాసు ఆగస్టు 23

హవాయి విశ్వ విద్యాలయపు ప్రాచ్యశాఖ కింద ఉన్నతవిద్య నభ్యసించడానికి స్కాలర్‌షిప్‌ల నిమిత్తం భారతీయ అభ్యర్థులు, పరిశోధకులు, ఉద్యోగుల నుంచి అప్లికేషన్లు కోరబడ్డాయి.

ఆ కేంద్రంలో విద్యార్థి ఇన్స్ట్రక్షనల్ సహాయం, ఇంజనీరింగ్, హార్టికల్చర్, వారసత్వాలలో రెండేళ్లపాటు చదువులు సాగించడానికి ప్రయాణం, ట్యూషన్, మరియు సౌకర్యాలకు ఈ స్కాలర్‌షిప్‌లు ఇస్తారు.

రాంనగర్ ఆగస్టు 23

20-8-61 తేదీ నాడు శ్రీ గణేశ్ అధ్యక్షతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రాంనగరము విద్యార్థుల పోషకుల సంఘము ఏర్పాటు చేయబడి సమావేశము జరిగినది. ఇందులో క్రింది కార్యవర్గం ఎన్నుకో బడింది.

శ్రీయుతులు నారాయణ : అధ్యక్షులు, టి. అంజయ్య : కార్యదర్శి సభ్యులు రాజారాం: రాజారెడ్డి కిష్టయ్య,

తృతీయ ప్రణాళికపై లోక్‌సభలో చర్చ

ప్రజాసహకారాన్ని పొందడంలో ప్రభుత్వం విఫలమైందని పలువురి విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 22

తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై నేడు లోక్‌సభలో చర్చలు ప్రారంభమైనపుడు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల వాసుల ఆదాయాల మధ్య పెద్ద వ్యత్యాసం వుంటున్నదనీ ప్రణాళికల తయారులో వాటి అమలులో ప్రజాబాహుళ్యం సహకారం లభ్యంకావడంలేదనీ కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ప్రణాళికకు తుది మెరుగులు దిద్దేటప్పుడు ప్రజలను సంప్రదించకుండా ప్రణాళిక అమలులో సహకరించండి అని వారిని అర్థించడం వలన ఏమీ లాభం వుండదని శ్రీ వాజపేయి (జనసంఘం) అన్నారు.

ప్రణాళిక తయారీలో ప్రజా సహకారాన్ని అమోదాన్ని పొందలేదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామేశ్వర రావుకూడా విమర్శించారు.

ప్రణాళికపట పలువురు సభ్యులు పలు అభిప్రాయాలను వెలిబుచ్చారు కుటుంబ నియంత్రణ, వెనుకబడిన ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పడం, ధరలను స్థిరీకరించడం, సహకార రంగాన్ని విస్తరించడం అన్న అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు సభ్యులు అన్నారు.

లభ్యమయ్యే వనరుల పరిస్థితిని గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్త ప్రస్తావించారు. ప్రణాళికలోని భౌతిక లక్ష్యాలను సాధించడం సాధ్యమా కాదా అన్న అంశపైన ప్రణాళికల సంఘానికి విశ్వాసం లేదని ఆయన అన్నారు.

బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా ఇంతవరకూ అలభ్యంగా వున్న వనరులను వినియోగించుకోవాలని శ్రీ గుప్త విజ్ఞప్తి చేశారు.

దేశరక్షణావసరాలకు ప్రణాళిక ప్రాధాన్యం ఇవ్వలేదని శ్రీ వాజపేయి అన్నారు.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికలు చాలావరకు విజయవంతంగా అమలు అయినప్పటికి సాధారణ మానవుడి స్థితిని బాగుపర్చలేక పోయాయని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. ఎస్. మేల్కోటే అన్నారు.

సామ్యవాద పరళి సమాజ స్థాపనను ఆదర్శంగా పెట్టుకున్నా ప్రణాళికలలో ఏదశలోనూ సామ్యవాద మాత్రాలను విస్పష్టంగా ఉల్లేఖించిన ఉదాహరణ ఒకటికూడా లేదని శ్రీ ప్రతాప్ గంగాదేవ్‌వర్మ (గణతంత్ర పరిషత్తు) అన్నారు.

ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని డాక్టర్ ఎమ్.ఎస్ అనే (కాంగ్రెస్) అన్నారు.

పంజాబీసుబా సమస్యను అనేక మంది సభ్యులు ప్రస్తావించారు. ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి జాతీయైక్యత అత్యవసరం అన్న అంశంపై సభ్యులు విభిన్నాభిప్రాయాన్ని వెలిబుచ్చారు

బర్మానుంచి భారత్‌కు మని ఆర్డర్లు

నిషేదాన్ని తొలగించినా ఇంకా ఎన్నో అడ్డంకులు

రంగూన్, ఆగస్టు 22

బర్మా నుంచి భారతదేశానికి మనీఆర్డర్లను పంపకూడదన్న నిషేధాన్ని తొలగించిన అనంతరం నిన్న బర్మా నుంచి భారతదేశానికి 10 మంది మాత్రమే మనీఆర్డర్లు పంపగలారు. వారి సంతానం కాని బాధ్యతాని తమ తమ జిల్లాలలో నివసిస్తున్నారని భారత దేశంలోని జిలా కలెక్టర్‌లు జారీ చేసిన సర్టిఫికేట్లను భారతదేశ రాయబార కార్యాలయంవారు ధృవీకరించాలి. ఈ సర్టిఫికేట్లను సిరంటి బర్మాలోని తంతితపాల శాఖ అధికారులు అనేక అభ్యంతరాలను తీస్తున్నందున అనేక మంది మనీ ఆర్డర్లు పంపించలేక పోయారు.

మూడు వ్యాధులకు ఉచిత ఇంజక్షన్లు

హైదరాబాద్, ఆగస్టు 22

పిల్లల కోరింతదగ్గు, డిఫిరియా, టి బి వ్యాధులకు ఉచితంగా ఇంజక్షన్లు ఇచ్చే పథకమును హైదరాబాద్ లయన్స్‌క్లబ్‌వారు ప్రారంభిస్తున్నారు.

ఈ పథకం క్రింద దిల్లాదబాకిన్ పథ ఉన్న ఆనంద క్లినిక్‌లోను, నారాయణ గూడాలోని డాక్టర్ ప్రాఫి విద్యాలయంలోను పేద మధ్య తరగతి పిల్లలకు ఉచితంగా ఇంజక్షన్లు యిస్తారు.

ఈ పథకం క్రింద జరిగే వైద్య సహాయానికి శ్రీ యల్. యస్. గుప్తా 24 తేది సాయంత్రం గం 5-45 లకు ఆసంద్ క్లినిక్‌లో ప్రారంభోత్సవం చేస్తారు.

స్వరాష్ట్ర సమాలోకనం ఈశ్వరదత్తు

ముందడుగు వేస్తున్న ఆంధ్రరాష్ట్రం

ప్రాంతీయ భేదాలు వీడలేని రాష్ట్ర నాయకత్వం

పశ్చిమ బెంగాల్ భావినాయకత్వ సమస్య

అక్షరానుక్రమణికలో అగ్రస్థానం వహించే ఆంధ్ర రాష్ట్రం మరికొన్ని అంశాలలో కూడా ఇతర రాష్ట్రాల కంటె అగ్రగామిగా ఉండడానికి కృషిచేస్తున్నట్టే కనిపిస్తుంది దీనికి నిదర్శనంగా నియోగింపబడినదే న్యాయసంఘం ఈ సంఘ నియామకంతో తెలంగాణా, ఆంధ్రప్రాంతాలలోని శాసనాధికారాను కోడీకరించి ఒక ప్రత్యేక గ్రంథం రూపొందించడానికి తీవ్రకృషి ప్రారంభమైంది. సంక్షేమ రాజ్యం దృష్యా ఈ శాసనాలన్నిటినీ సమన్వయించి ఏకరూపం కల్పించడానికి కూడా వీరు యత్నిస్తారు.

రాజకీయంగా చూసినా రాష్ట్రంలోని పక్షాలన్నీ ఎన్నికల రంగస్థలానికి ప్రాతిపదిక కార్యక్రమాలను తీవ్రంగానే సాగిస్తున్నాయి.

కాంగ్రెస్ జననంఘ, స్వతంత్ర పార్టీల అధ్యక్షులు ముగ్గురూ కూడా ఆంధ్రులే కావడం కంటె ఇక్కడ రాజకీయ వాతావరణాన్ని ప్రభావింపజేసేది లేదు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎప్పుడూ ఉండనే ఉంది.

ఇవన్నీ ఇలా ఉండగా ప్రాంతీయ పక్షాలు కూడా ఇక్కడ లేకపోలేదు. ఆంధ్రకేసరి నెలకొల్పిన ప్రజాపార్టీ అయన పేరుతో కొంతబలంచేకూర్చుకోవడానికి యత్నిస్తున్నది. ప్రజాశానికి ముఖ్య శిష్యుడైన శ్రీ తెన్నేటికి విశాఖ ప్రాంతంలో చెప్పుకోదగ్గ వలుకుబడి లేకపోలేదు.

లోహియా వర్గీయులూ, ప్రజా సోషలిస్టులూ అంత బలంగా ఉన్నారనడానికేమీ ఆస్కారంలేదు.

రంగా నాయకత్వాన నడిచే స్వతంత్రపార్టీ కృష్ణా, గుంటూరులలో ఘనంగానే విజయం సాధించుకో వచ్చు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువైన స్థానాలలో మాత్రం కమ్యూనిస్టులకు ఓట్లు ఎక్కువ రావచ్చు.

రాజకీయంగా చూస్తే కాంగ్రెస్ బలమైన పక్షమే కాని దీని విజయానికి చాలా అవరోధాలున్నాయి. దీని నిర్వహణ వ్యవస్థ మరీ ముక్కలై కూర్చుంది. మంత్రి మండలి మధ్యనే పరస్పరాధ్యతలే తక్కువయాయి

ఇప్పటికి ఈనాయకులు సర్కారు, రాయలసీమ, తెలంగాణా భేదాలు ప్రచారమూలేదు. అందుచేత ఇక్కడ కాంగ్రెసును చెక్కుచెదరదు

మధ్యభారతం

ఈ రాష్ట్రంలో అధిక పారిశ్రామిక సంస్థలకు వ్యక్తిగత యాజమాన్యానికి విడిదిపెడుతూ చేసిన ప్రభుత్వ నిర్ణయం ఇక్కడి వాతావరణాన్ని చాలా మార్చింది.

అలా చేస్తూనే ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే పారిశ్రామిక సంస్థలో సైతం పరిణామాలను ప్రవేశపెట్టి పైవారితో సమస్థాయి సాధించడానికన్నీ కృషి జరుగుతున్నది

సమైక్య కృషి కోసం ఇద్దరు ముగురు మంత్రులతో ఒక సంఘం నెలకొని రాష్ట్రానికి అవసరమైన ముడి పదార్థాలను కేంద్రంనుంచి సరఫరా చేసుకోవడానికి కృషిచేయడంకూడా పరిశ్రమలను పటిష్ఠం చేయడానికి తోడ్పడుతున్నది. పైగా కేంద్రంలో ఒక అధికార మధ్యవర్తిని నియోగించుకోవడమూ, 20 నగరాలలో పారిశ్రామికాభివృద్ధికి స్థలం సేకరించడమూకూడా జరిగాయి.

* * *

గుజరాతు తన పరిశ్రమల అభివృద్ధికిఇతోధికకృషిచేస్తున్నది. లఘు పరిశ్రమలకు ప్రత్యేకసంస్థనెలకొల్పుకున్నారు. అయితే ఈ ఉత్పత్తుల విక్రయానికి దూరదేశాలకుకూడా ప్రతినిధులను పంపారుకాని చాలా ప్రాంతాలలో అనేక కారణాలవల్ల అవి తిరిగి రావలసివచ్చాయి.

లఘుపరిశ్రమలకు ఏనకేదావ్యవసాయేన ముడిపదార్థాలను సాధించుకోవాలని యత్నం చేస్తున్నారు.

పారిశ్రామిక సంస్థల నిర్మాణానికి స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వం ఉదారంగానే వ్యవహరిస్తున్నది. రాష్ట్రప్రభుత్వం తృతీయ ప్రణాళికా విజయానికేకాక వ్యాపార పారిశ్రామిక రంగాలలో దేశానికి నాయకత్వం వహించాలని ప్రయత్నిస్తున్నది.

ఉత్తరప్రదేశ్‌లో వరదల బీభత్సం

వందలాది గ్రామాలు జలమయం, వేలాదిమందికి నిరాశ్రయం

లక్నో, ఆగస్టు 23

రప్తీనదిపొంగులువారుతూ గోరఖ్‌పూర్‌వద్ద ప్రమాదసూచనకు మూడడుగుల పైగా ప్రవహిస్తున్నది.

గోరఖ్‌పూర్ జిల్లాలోని వదులన్నీ ఉధృతంగా విజృంభిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇంతవరకూ ఈ వరదలవల్ల 68 గ్రామాలు పెద్ద దెబ్బతిన్నాయి. సుమారు లక్ష యెకరాలు ధ్వంసమయాయి. 12 వేలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

ఘగ్రానది ప్రమాదస్థాయి దాటి ప్రవహిస్తున్నది.

బర్హంకీ జిల్లాలో వదులన్నీ పొంగులువారుతున్నాయి.

ఇంతవరకూ ఘగ్రా వరదలవల్ల 251 గ్రామాలలోని 55 వేల మంది ప్రజలునిరాశ్రయులయారు. సుమారు 150 గృహాలు పేలవుటమయాయి.

అజంఘడ్ ప్రాంతంలో ఈ వరద ప్రమాదం నుండి రక్షించడానికి 90 బోటులు పని చేస్తున్నాయి. 363 మంది ప్రజలు, 237 పశువుల మందలు ఇతరప్రాంతాలకు తరలవలసి వచ్చింది.

అగ్రా - బొంబాయి రోడ్డు గట్టి దెబ్బతిన్నది.

బస్తీ జిల్లాలో ఘగ్రా, కువానా, రప్తీ, కుంకా నదులు ఉప్పొంగుతున్నాయి. వీటివల్ల 400 గ్రామాలలోని లక్షా ఇరవైయేడు వేలమంది దెబ్బతిన్నారు.

ఈ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి 50 బోటులు పరిచేస్తున్నాయి.

సూర్యదేవుకు ప్రమాదస్థితి

అమృతసర్, ఆగస్టు 23

కారానింగ్ ఉద్యమానికి ప్రతిగా నిరాహారదీక్ష సాగిస్తున్న యోగిరాజ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి 8 వ రోజున కొంచం అందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

నేడుపరోజు నిరాహారదీక్ష సాగిస్తున్న స్వామి రామేశ్వరానంద ఇప్పటికి 10పౌనులుతగ్గారనితెలుస్తున్నది.

భారతదేశానికి పంపిన అమెరికా గోధుమ

టర్కీకి తరలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

టర్కీలో ఏర్పడిన క్షామ పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం అమెరికా నుంచి యీ దేశానికి వస్తున్న 40 వేల టన్నుల గోధుమను టర్కీకి తరలించింది. ఈ గోధుమలు సముద్ర మార్గాన ఇక్కడికి చేరుతుండగానే యీ పని జరిగింది.

ఇప్పటికప్పుడే భారత దేశానికి వస్తున్న 2 నావలను టర్కీకి తరలించారు. 3 నావను కూడ తరలింప చేస్తారు. టర్కీ తిరువాత నెమ్మదిగా యీరుణాన్ని తీర్చుకొంటుంది.

భారత రాజధానిలో కుంభవృష్టి

ఈ నెలలో ఏడుగురి మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

నిన్న ఢిల్లీలో కురిసినంతవాన పదిహేడు సంవత్సరాల ఈమధ్య అంతగా పడలేదు ఉదయం 8 గం. నుండి రాత్రి 8 వరకూ ధారాపాతంగా వర్షం పడుతూనే ఉంది. దీని ఫలితంగా పాత, కొత్త ఢిల్లీలలో రహదార్లు పాడయాయి.

ఈ నెలలో పడిన వానల వల్ల ఎన్నో యిళ్ళు నేల కూలాయి. చెట్లు పరిగిపడి ఏడుగురు మరణించారు 24 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఇళ్ళుకూలి బాలికమృతి

8 మందికి తీవ్రంగా గాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

నిన్న కురిసిన భారీ వర్షాల వల్ల ఇక్కడ కొన్ని ఇళ్ళు నేలకూలాయి. ఈ ప్రమాదాలలో ఒక బాలిక మరణించింది. ఎనమండుగురు గాయపడారు.

ఈ మాసంలో ఇక్కడ సుమారు 59 దుర్కుల్లు నావ పడింది.

కాజీపేటలో బహిరంగ రంగస్థల నిర్మాణం

కాజీపేట, ఆగస్టు 23

సమితి అధ్వర్యాన ఇక్కడ నిర్మితమయ్యే బహిరంగ రంగస్థలానికి శాసన సభ్యులు శ్రీ పుట్టం బాలకృష్ణమూలు శంఖుస్థాపన చేశారు.

గ్రామ సహాయక శిక్షణా శిబిరంలో సమితి ఉపాధ్యక్షుడు శ్రీ చిలుకూరి వెంకటసుబ్బారావు ప్రారంభోపన్యాసం చేశారు శ్రీ వి. సత్యనారాయణదేశి రాజులు వందనసమర్పణ చేశారు.

జీవరాజ్ మెహతాకు కాంగ్రెస్ టిక్కట్టు

ఎన్నికల సంఘం నిర్ణయం

అహమ్మదాబాద్, ఆగస్టు 23

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం నేడు తరిగి సమావేశమై పక్షే ఎన్నికల్లో అమేలీ నియోజకవర్గం నించి విధాన సభకు పోటీ చేసేందుకు గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా దాఖలు చేసిన అభ్యర్థిత్వ పత్రాన్ని అంగీకరించి కేంద్ర పార్టీ ఎన్నికల కమిటీకి ఈ విషయమై సిఫార్సు చేయాలని నిర్ణయించింది. ఈ నియోజకవర్గం నించి శ్రీ మెహతా ఒక్కరే పార్టీ తరపున పోటీ చేయనున్నారు.

దశమ్ పదవీ నియమావళికి విరుద్ధంగా వీరొక్కరే అభ్యర్థిత్వాన్ని పార్టీకే ఎన్నికల కమిటీ శిఫార్సు చేయనున్నది.

అదే నియోజక వర్గం నుంచి పార్లమెంటు స్థానానికి పోటీచేయడానికై ముఖ్యమంత్రి పతి సుశ్రీమతి హంసబెన్ మెహతా పెట్టుకున్న దరఖాస్తును ప్రదేశ్ సంఘం తోసిపుచ్చి, సూరాత్ జిల్లా నించి పార్లమెంటుకు ఎన్నికై ప్రస్తుత సభ్యులుగావున్న శ్రీ ఆదుబెన్ వాకు ఈ నియోజకవర్గంనుండి పోటీచేసే అర్హతను ఈసంఘం అమోదించింది.

ఇంగ్లండు-ఆస్ట్రేలియా క్రికెట్ పోటీ డ్రా

లండన్, ఆగస్టు 22

ఇంగ్లండు - ఆస్ట్రేలియాల మధ్య జరుగుతున్న ఆఖరు క్రికెట్ పోటీ నేడు డ్రా అయింది.

జనవాణి

బియ్యం రవాణాకు రైల్వేలో అక్రమాలు

అర్యా !

1961 సంవత్సరం ప్రారంభం నుంచి బియ్యం, ధాన్యం రైలుద్వారా రవాణా పెరిగిన్నట్టు రైల్వేశాఖ వారివిచిత్రధోరణి గురించి తరచు పత్రికలు జరుగుతూనే వున్నవి ఇందు గురించి వార్తా పత్రికలు యిచ్చిన సహకారం కూడా రైల్వేశాఖ ముందు యెందుకూ పనికి రాకుండా పోయింది.

గతమాసంలో రైల్వే శాఖ తమ క్రింది అధికారులను బియ్యం ధాన్యం యెగుమతికి ప్రాముఖ్యము వహించిన తాడేపల్లిగూడెం నిడదవోలు, భీమవరం పటణాల్కు పంపించి నిల్వయున్న వాగనుయిండెంట్లు అన్నీ కాన్సిల్ చేసుకోవలసినదిగా యెగుమతి దార్లకు వతిడి తెచ్చి నిరాశ చెందించారు. అదిగాక రైల్వేశాఖ నిల్వయున్న యిండెంట్లకు వాగన్లు సప్లయిచేయజాలని సితిలోవుండి ఒకేఒక దిగుమతి సేవన్కు వందలాది వాగను సప్లయిచేసి రవాణాదార్లు క్యాన్సిల్ చేసుకొన్న యిండెంట్లు బోగస్‌గా చిత్రించారు పైగా గత మూడుమాసాలుగా కొత్త యిండెంటు తీసుకొనుటకు నిరాకరిస్తూ వున్నారు. ఈ పరిస్థితిలో మొన్న కేంద్ర రైల్వేమంత్రి జగజీవన్ రామ్ ఖాళీవాగన్లు సరిగా ఉపయోగించడం లేదని చేసిన ప్రకటన గమనిస్తే రైల్వే అధికారుల ప్రకటనలకు, రైల్వేమంత్రి ప్రకటనకు వ్యత్యాసం బోధపడుతుంది

బియ్యం, ధాన్యం రవాణాకు కొత్త యిండెంట్లు పెటుకొనుటకు అనుమతించవలసినదిగా రవాణా దార్లవిజ్ఞప్తుల ఫలితంగా యీ నెల 18 వ తేదిని చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు అఫ్ దక్షిణరైల్వే బెజవాడలో ఏర్పాటు చేసిన సమావేశమునకు కేవలం మిల్లర్ల ప్రతినిధులను మాత్రమే ఆహ్వానించి కొన్ని అసంపూర్తినిరయాలు చేశారట్లు తెలిసింది. అదిగాక శ్రీ మాధవ మీనన్ కూడా పత్రికా ప్రకటన చేస్తూ ప్రస్తుతం పెండింగులో వున్న యిండెంట్లు కేన్సిల్ చేసుకోవలసిందిగా సూచించిన విధానమునకు యెట్టి ఆమోదము లభించలేదన్నారు. యెగుమతి దారులను పిలిచి మీ యిండెంట్లను రద్దు చేసుకోవలసినదిగా కోరడంకన్న క్రమప్రకారంగా సప్లయి చేసిన యిడల అతర్వాత కార్యక్రమం నిర్ణయించుకోవచ్చును

దాని అరం బియ్యం రవాణా నిమిత్తం వాగన్లు గవర్నమెంటుకు మాత్రమే సప్లయి చేస్తారు. ఇచ్చట ఆంధ్రా ప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధాన్య సేకరణగాని, ధరలు కంట్రోలుగాని అమలులో లేవు.

ఆంధ్రలోని బియ్యం రకాలకు కేరళలో యెక్కువధర వున్నదన్నారు ఈ ధరలు హెచ్చు తగులకు పూర్తిగా రైల్వే శాఖ మాత్రమే బాధ్యులు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాని; ప్రయివేటు వర్తకులు గాని బాధ్యులు కారు. సకాలములో సక్రమమైన పద్ధతిలో రైల్వేశాఖ వాగన్లు సరఫరా చేసేయెడల ధరలు యెంతమాత్రం పెరుగవు. వుదాహరణకు కొచ్చిన్, కాలికిట్టులకు యీ ప్రాంతంలో చాలాకాలము నుంచి వాగను సప్లయి లేదు. అదే కేరళ రాష్ట్రంలోని ట్రివేంద్రంకు కొద్దిగా వాగన్లు సరఫరా జరిగినవి. అందువలన ఒకే రకం బియ్యంకు ట్రివేంద్రం మార్కెట్టు కన్నా కొచ్చిన్, కేలికట్టు మార్కెట్లు ధరలో తేడా వున్నది కనుక యీ ధరలు పెరుగుదల అంతకూ రైల్వే శాఖదే బాధ్యత.

18 వ తేది సమావేశంలో ప్రస్తుతం నిల్వ పేరుకొనియున్న యిండెంట్లు పూరి అయిన తర్వాత కొతగా యిండెంట్లు రిజిష్టరు చేసుకొనుటకు మిల్లర్లు, వరకులు 95:5 నిష్పత్తిలో అనుమతిస్తారన్న వదంతి బయలుదేరింది. ఇది నిజమైన సదరు నిర్ణయించాలా అక్రమైనదో ఆలోచితమైనదిన్ని.

18వ తేది సమావేశమునకు పత్రికా ప్రతినిధులను ఆహ్వానించక పోవుటవలన యీచిక్కు ఏర్పడినది అందువల్ల యికముందు కొత్తగా రిజిష్టరు చేయవలసిన యిండెంట్ల నిష్పత్తి వర్తకులు, మిల్లర్లకు 50:50పద్ధతిలో వుంచవలయును. విషయం గ్రహించకుండా తొందర నిర్ణయాలు చేయరని ఆశిస్తూ యున్నాను.

ఎ. హెచ్. గుప్తేశ్వరరావు,
కార్యదర్శి, మర్చంట్సుఛాంబర్.
తాడేపల్లిగూడెం

* * *

ఏలూరు బస్సు సౌండు

అర్యా,

బస్సుయాత్రలను ప్రభుత్వం జాతీయం చేస్తున్నదంటె ప్రయివేటు యాజమాన్యం కంటె సౌకర్యాలు చేకూరుస్తుందని ఆశించారు ప్రజలు. కాని వారి ఆశలన్నీ నిరాశలే అయాయి పథకం ప్రారంభించక ముందు దానికి అవసరమైన యేర్పాట్లు పూర్తి చేసుకోకుండా పని మొదలు పెట్టడం ప్రజాస్వామ్యానికి ఉచితం కాదు.

పశ్చిమ గోదావరి జిల్లా ముఖ్య పటణమైన ఏలూరులో ప్రయాణీకులకు కూర్చునేందుకు షెడ్డు సౌకర్యంలేదు. ఒక వైపు గ్రాండు ట్రంకు రోడు బస్సులు పోతుంటాయి. మరోవైపు స్టేటు బస్సులు పోతాయి.

ఈ స్థితిలో ఇక్కడ షెడ్డు నిర్మాణం అత్యవసరం. కనీసం వానలూ, ఎండలూ వేధించకుండా అయినా ప్రభుత్వం శ్రద్ధతీసుకుని సాధ్యమయినంత త్వరలో ఇక్కడ బస్సు స్టాండులో షెడ్డు నిర్మాణం చేస్తారని ఆశిస్తాను

ఏలూరు ఒకవిలేఖరి

ఏలూరులో సూపర్వైజర్ల సభ

ఏలూరు, ఆగస్టు 23

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో నిన్నటిరోజున సహకార సంఘాల క్రింద పనిచేస్తున్న సూపర్ వైజర్‌ల మహాసభజరిగింది. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ హనుమంతరావు అధ్యక్షత వహించారు. బెంగుళూరు రిజర్వుబ్యాంకు ఉన్నతోద్యోగి శ్రీ చిదంబరం, స్పెషల్ డివ్యూటీ రిజిస్ట్రార్, (ఋణాలు) శ్రీ పి. సదాశివన్ ప్రసంగించారు.

జిల్లాకేంద్ర సహకార సంఘ బ్యాంకు అధ్యక్షులు శ్రీ బ్రహ్మదిలక్ష్మయ్య న్యాయ యమ్. ఎల్. ఏ. మాట్లాడుత

నందికొండవద్ద వన్య మృగ సంరక్షణ కేంద్రం

—:(o):—

ప్రభుత్వంయోచిస్తున్నట్టు మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగారు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు దగ్గరగా కృష్ణానదీతీరంలోని నందికొండవద్ద ఒక వన్య మృగ సంరక్షణా కేంద్రాన్ని నెలకొల్పనున్నట్లు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ లోనూ, గూడెం ప్రాంతాల్లోనూ మరొక రక్షణాలయాన్ని నిర్మించేందుకు కూడా ఒక ప్రతిపాదన ఉన్నదని అయన అన్నారు.

ఈ విషయంపై ఆంధ్ర ప్రభుత్వం తీసికొన్న వివిధాంశాలను వివరిస్తూ అయన వన్యమృగ పక్షి సంరక్షణ చట్టాని గూర్చి ప్రభుత్వం పరిశీలిస్తూ వచ్చింధని, నవంబరులో శాసన సభలో వచ్చే చర్చల్లో యీ విషయాన్ని కూడా చర్చిస్తుందనీ అయన అన్నారు.

మీరాలమ్మ చెరువువద్ద ఒకపక్క ప్రదర్శనశాల మూడువందల యెకరాల అవరణ కలిగిన ప్రదేశంలో నిర్మించడానికి ప్రతిపాదన ఉన్నదనీ, అది శాస్త్రీయ విద్యానిపుణుల ద్వారా వన్య జీవితాన్ని అరం చేసికొనడానికి విద్యాకేంద్రంగా వుండగలదనీ చెప్పారు. దానికి ఒక చిత్రవస్తునిలయం, ఒక ప్రయోగశాల కూడా చేర్చబడుతవనీ అయన చెప్పారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో మృగోద్యానవనానికి రు. 2,500,000 లను కేటాయించడానికి ప్రతిపాదన ఉన్నదనీ, దానిలో రు 1,200 000 అప్పుడే ఖర్చు చేయబడిందనికూడా వారు చెప్పారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

పాక్ జలసంధి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ఒక జలసంధిని మన్నార్ పెంధుశాఖలో కలిపి ఓడల శాలవను త్రవ్వాలన్న ప్రతిపాదన పరిశీలించబడుతోందని కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి, డాక్టర్ పి. సుబ్బారాయన్ మొన్న లోక్ సభలో శ్రీ యాదవ్ నారాయణ్ జూదవ్, మరో ఇద్దరు సభ్యులూ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు

ఇందుకు సర్వే జరగవలసి వుందనీ, ఇందుకై, తృతీయ ప్రణాళికలో రూ. 16 లక్షలు కేటాయించబడిందనికూడా డాక్టర్ సుబ్బరాయన్ చెప్పారు.

భారతదేశంలో నిర్మించిన నౌకలు

హిందూస్తాన్ షిప్‌యార్డ్‌లో నిర్మించిన నౌకలకూ, యునైటెడ్ కింగ్‌డంలో నిర్మించిన నౌకలకూ ధరలో వ్యత్యాసం చెప్పడం కష్టమనీ, అ రెండుచోట్ల ఒకేరకం నౌకలు నిర్మించబడినప్పుడే ధరల వ్యత్యాసం తెలుసుకోగలుగుతామని కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి, డాక్టర్ పి. సుబ్బరాయన్ లోక్‌సభలో శ్రీ ఇంద్రజిత్ గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

బహుమతి బాండ్ల పథకం

1961 జూలై అఖరు వరకూ బహుమతి బాండ్ల అమ్మకంవల్ల 16.7కోట్ల రూపాయలు వచ్చాయనీ, అందులో లాభం వర్తిస్తకి లేదనీ, బాండ్ల అసలు మొత్తం 1995 ఏప్రిల్ 1 న తేదీ తర్వాత వూర్తిగా తిరిగి యివ్వాలనీ, వడ్డీ బహుమతుల రూపంలో పంచిపెట్టడం జరుగుతున్నదనీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోక్‌సభలో శ్రీ వి యల్. జారుపాల్ ప్రశ్నకు యిచ్చిన లిఖితసమాధానంలో తెలియచేశారు.

శాసనాల పునఃపరిశీలన అభిప్రాయ సేకరణ

హైదరాబాద్ ఆగస్టు 22

రాష్ట్రంలో అమలులో వున్న వివిధ శాసనాలను పరిశీలించి, వాటిలోని లోటుపాట్లను సవరించి నిమిత్తం ప్రతిపాదనలు రూపొందించడానికై రాష్ట్ర ప్రభుత్వం లా కమిషన్‌ను నియమించింది. ఎస్టేటు, ఇనాం, పెత్తందారీ, పోలీసు శాఖలకు సంబంధించిన శాసనాల పరిశీలన అప్పుడే ప్రారంభంచబడింది. యీ శాసనాలను సవరించడంలో, మార్పులు కూర్పులు చేయడంలో ప్రజలు, న్యాయవాదులు రచయితలు తమ అభిప్రాయాలను తెల్పవచ్చు. హైదరాబాదు పబ్లిక్ లైబ్రరీ భవనంలో వున్న లా కమిషన్ కార్యదర్శికి సెప్టెంబరు 30 వ తేదీలోగా తమ అభిప్రాయాలను పంపుకోవచ్చు.

నగరానికి రక్షణమంత్రి రాక

సికింద్రాబాదులో ఎన్. సి. సి. దళాల ప్రదర్శనలు

హైదరాబాదు ఆగస్టు 23

1961 ఆగస్టు 27వ తేదీన రక్షణ శాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ హైదరాబాదుకు వస్తారు అయన గౌరవార్థం ఆరోజు 7.30 గంటలకు సికిందరాబాదు పరేడుమైదానంలో హెడ్‌క్వార్టర్సు 12వ సర్కిల్ కెడెట్లు ఎన్. సి. సి. ప్రదర్శనలు జరుపుతారు,

ప్రదర్శనలలో యీ దిగువ పేర్కొన్న ప్రత్యేక అంశాలు ఉంటాయి:-

1. ఎన్. సి. సి. బాలబాలికల పరేడును రక్షణమంత్రి తనిఖీ చేస్తారు.

2. జూనియర్ డివిజన్ బాలురు సామూహికంగా వ్యాయామ ప్రదర్శనలు జరుపుతారు. తరువాత 15వ అంధ్ర వైమానిక యన్. సి. సి కెడెట ప్రదర్శనలు ఉంటాయి.

3. చివరో కృత్రిమ యుద్ధప్రదర్శన జరుగుతుంది.

బాలబాలికల జూనియర్, సీనియర్ డివిజన్లనుండి 200 మంది కెడెట్లు పరేడులో పాల్గొంటారు. ఇందులో ఎ. సి. సి ఎన్ సి. సి రైఫిల్ దళసభ్యులు, హైదరాబాదు పోలీసు బ్యాండు, ఎఐసి కేంద్ర బ్యాండు, ఇ.ఎం.ఇ.కేంద్రబ్యాండులు కూడా పరేడులో పాల్గొంటాయి. రక్షణమంత్రిప్రదర్శనలనన్నింటినీ తిలకించిన తరువాత వారిని వుద్దేశించి ప్రసంగిస్తారు. జంటనగరాల ప్రజలు అధికసంఖ్యలో వచ్చి యీ ప్రదర్శనలను చూడవలసిందిగా ఎన్ సి. సి వారు అహ్వానిస్తున్నారు. తమ పిల్లలు వేసే యీ సాహసోపేతమైన ఈ ప్రదర్శనలను ప్రజలు చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు మొదటిసారి ఈ ప్రదర్శనలను 1961 ఆగస్టు 26వ తేదీన జరపాల్సివుండే కాని రక్షణమంత్రి 27వ తేదీన ఆదివారం వస్తారు కాబట్టి యీ కార్యక్రమాన్ని కూడా ఆరోజే జరుపడానికి నిశ్చయించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ

ఆంగ్లభాషాధ్యాపకుని రాజీనామా

సీనియారిటీని గురించినందుకు నిరసన

హైదరాబాద్, ఆగస్టు 23

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు లెక్చరరుగా పనిచేస్తున్న శ్రీ బి. జి. కృష్ణమ్మ, తన సీనియారిటీని విశ్వవిద్యాలయ అధికారులు గుర్తించనందుకు నిరసనగా రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునికి అందజేశారు.

16సంవత్సరాలనుంచీ శ్రీకృష్ణమ్మ పనిచేస్తున్నా, వారి సీనియారిటీని గుర్తించి వారికి రీడర్‌షిప్ ఇవ్వనందుకుఅయన తనఅసమ్మతిని తెలియచేస్తూ రాజీనామా ఇచ్చారు.

అంతేకాక అయనను హైదరాబాద్ సాయంత్రపు కళాశాలనుంచి పగటి పైన్యుకళాశాలకు బదిలీచేశారు.

ఆగస్టు 21న వారు రాజీనామా ఇచ్చారు.

నేపాల్ మహారాజు చైనా పర్యటన

—:(o):—

ఏవరెస్టు పర్వతప్రాంత విషయం చర్చిస్తారట

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రధాని చౌఎన్‌లై ఆహ్వానంపై నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర సెప్టెంబరు 28 నుండి చైనాలో పర్యటించనున్నట్లు తెలియవచ్చింది.

చైనాలో తమ పార్టీ సాధించిన పారిశ్రామిక పురోభివృద్ధి, అభివృద్ధికర కేంద్రాలను శ్రీ మహేంద్రకు ఈ సందర్భంలో చౌఎన్‌లై వివరిస్తారట.

ఖాట్మాండూనించి వచ్చిన వార్తల ప్రకారం వివాదగ్రస్త సమస్యఅయిన ఎవరెస్టు శిఖరం విషయం శ్రీ మహేంద్ర చైనా ప్రధానితో చర్చించనున్నట్లు తెలియవచ్చింది. ఏది ఏమైనా ఈ పర్వతప్రాంతం నేపాల్ రాజ్యంలోనే వుండాలని నేపాల్ ప్రభుత్వ ఉద్దేశ్యమని యీ నట్లు గూడా గట్టిగా తెలుస్తోంది.

[వాఫెన్]

శ్రీ ఆర్. జయంత్‌కు తిరిగి ఉద్యోగం

పోస్టుమాస్టర్ జనరల్ ఉత్తరువు

హైదరాబాద్. ఆగస్టు 23

కేంద్రప్రభుత్వ సిబ్బంది సమ్మె సందర్భంలో తాత్కాలికంగా తొలగించబడిన శ్రీ ఆర్ జయంత్‌ను ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ తిరిగి పనిలోకి చేర్చుకొన్నారు. అఖిల భారత పోస్టల్ సిబ్బందిసంఘం ఆంధ్రా సర్కిల్ కార్యదర్శిగా శ్రీ జయంత్ పని చేస్తున్నారు.

1960 జులై 11 నుంచి వారిని పనినుండి తొలగించారు.

ప్రస్తుతం నెల్లూరులో పనినుండి తొలగించ బడిన మరో ఇద్దరిని కూడా ఉద్యోగంలో చేర్చుకోవటానికి అవకాశ మేర్పడింది.

సమ్మె నాయకులనే పనిలో చేర్చుకొంటున్నపుడు సామాన్య సభ్యులను చేర్చుకోకుండా పనినుండి తొలగించడంలో విజ్ఞత లేదని యీ సంఘం అధ్యక్షుడు శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. శ్రీ జయంత్‌ను పనిలో చేర్చుకొన్నందుకు అయన హర్షాన్ని వెలిబుచ్చారు.

ఆర్థిక మంత్రి పర్యటన

అరిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 23వ తేదీ ఉదయం 10.05 గంటలకు విమానంలో బయలుదేరి మద్రాసు వెళ్తారు. అక్కడి నుంచి తిరుపతి వెళ్లి 26వ తేది సాయంత్రం 4.35 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

* * *

అహార, వ్యవసాయ కార్మిక శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఆగస్టు 28వ తేదీన సా. 5-15 గం లకు విమానంలో బయలుదేరి కొత్త ఢిల్లీ వెళారు. సెప్టెంబరు 1వ తేది ఉదయం 9-25 గం. లకు హైద్రాబాదుకు చేరుకుంటారు.

ప్రాగాటూల్సు కార్మిక నాయకుల బర్తరఫ్

—:(o):—

ఇంతవరకు ఐదుగురి తొలగింపు

హైదరాబాద్, ఆగస్టు 23

ప్రాగాటూల్సు కార్పొరేషన్ కార్మిక నాయకును మరో ముగ్గురిని ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేశారు.

బర్తరఫయినవారి పేర్లు:

1. టి వికర్, 2. వి. సత్యనారాయణ. 3 యాదగిరి ఇంతకు ముందే 11 తేదీన అర్బనైజింగ్ కార్యదర్శి శ్రీ పట్నాయక్‌ను బర్తరఫ్ చేశారు. దానికిముందే అజీజ్ అనే మరో వ్యక్తిని (గేట్ సార్టంట్)తొలగించారు. అజీజ్‌మీద యజమానులకు విశ్వాసంలేదనే కారణంతో అయన్ను తొలగించారు. మిగతా ముగ్గురు సంస్థ అవరణలో కార్మిక సంఘానికి నిధులు వసూలు చేశారనే కారణం మూపారు అధికారులు

ఈ విషయంలో జోక్యం కల్పించుకోవలసిందిగా కార్మిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిని,లేబర్ కమిషనరును కార్మిక సంఘం కోరింది

లాతూరు పరపాలక సంఘ ఎన్నికలు

బొంబాయి, ఆగస్టు 23

గోవింద్ గ్యాందు మరి తొమ్మండుగురు దరఖాస్తులు చేసిన అర్జీలపై పరిశీలనను బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పటేల్, జస్టిస్ చంద్రాచూడ్‌లు అనుమతించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో లాతూరు పురపాలకసంఘ సభ్యులుగా ఎన్నికైన శ్రీ బిపిస్‌చంద్రి బాపూరావు మరి 15 మంది ఎన్నిక చెల్లనేరదని అన్నారు.

ఆక్రాయిపన్ను సమూనా రేట్లు

స్థాయిసంఘ పరిశీలనకు సమర్పణ

హైదరాబాదు ఆగస్టు 23

ఆక్రాయిపన్ను సమూనారేట్లు పట్టికను స్థాయిసంఘ పరిశీలనకు పంపాలని నగరపాలక సంఘం నేడు నిర్ణయించింది ఈ తీర్మానానికి అనుకూలంగా 56 గురు, ప్రతికూలంగా 28 మంది ఓటు చేశారు అసలు ఆక్రాయి పన్ను అంటూ వుండనే వుండరాదనీ శ్రీ గోస్వామి అన్నారు ఈ విషయమై గోస్వామి కొండలరెడ్డి (స్వతంత్ర) మధ్య వాదోపవాదములు హెచ్చి సభలోగలాటాలుకారణమైంది సభకు అధ్యక్షత వహించిన శ్రీ దుసాజ్ తన అధికారమును పురస్కరించుకొని సమావేశమును వాయిదా వేయవలసి వస్తుందని హెచ్చరించటంతో సదుమణిగింది.

స్థాయిసంఘం నాలుగురోజులుగా వరుసగా సమావేశమైకూడా యీ సమస్యకు పరిష్కారం కనిపెట్టలేక పోవటాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ నరసింహాచార్య నిశితంగావిమర్శించారు.

స్థాయిసంఘాధ్యక్షులు శ్రీ వీరేశం మాట్లాడుతూ సమూనారేట్లు విషయమై ప్రభుత్వంనుంచి వతిది జారయిందనీ ఆక్రాయిని రద్దుచేసి అర్థికంగా విలబడేశక్తి కన్పించటంలేదనీ అన్నారు. ఆక్రాయిపన్ను రద్దుచేస్తే వర్తకులు సమ్మెచేస్తామని బెదిరిస్తున్నారు. మరో వంక నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలుగూడా జాప్తిగా ఉన్నందున ఆక్రాయి వద్దుక్రింద కోటిరూపాయలు వసూలు చేయాలని స్థాయి సంఘం తలంచు. అందువల్ల యీ పరిస్థితిని కూడంగా పరిశీలించేందుకు తిరిగి స్థాయీ సంఘముకు అవకాశం ఇవ్వటంలో తప్పులేదన్నారు

ఆక్రాయి పన్ను రద్దుచేయాలని 28 మంది ఓటు చేశారు. 56 గురు ఈ పన్ను రేటు సమన్యను స్థాయి సంఘ పరిశీలనకు పంపాలని ఓటు చేశారు.

లాటరీల నిషేధం

న్యాయ సమ్మతమేనని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

లాటరీల నిషేధం న్యాయసమ్మతమేనని సుప్రీంకోర్టు రాజ్యాంగ పీఠం నేడు అర్. యం. డి. పి పజిల్సులో అపీలులో తీర్పు యిచ్చింది.

కోహిర్ తాలూకా వెనుకబడిన జాతులసమావేశం

కోహిర్, ఆగస్టు 23

కోహిర్ తాలూకా హరిజన, గిరిజన, వెనుకబడిన జాతుల మహాసభ ఖమ్మారులో ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముదిరాజ సంఘ అధ్యక్షులు శ్రీ పెంటయ్యగారి అధ్యక్షతన జరిగింది

భూమి లేని పేదలకు ఐదుగుంటల భూములు పట్టాలకు ఇవ్వటంలో గ్రామాధికారులు అనేక ఆటంకాలు కల్పిస్తున్నారని దళిత జాతులసంఘ కార్యదర్శి శ్రీ నారాయణరావు సభలో ఆరోపించారు. శ్రీయుతులు పి. ముదిరాజ్, అల్లి రాజయ్య, లక్ష్మయ్య గారలు కూడా సభలో ప్రసంగించారు.

ఖైరతాబాదు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం

హైదరాబాద్, ఆగస్టు 23

ఖైరతాబాద్‌లోని ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి అసిస్టెంట్ డి. వి. శ్రీ వెంకటరామారావు యీనెల 22 న ప్రారంభోత్సవము చేశారు. ప్రధానోపాధ్యాయిని కుమారి శారదాదేవి అతిథులకు స్వాగతం పలికారు.

ఉపాధ్యక్షుడుగా యం.ఆర్.నాగేశ్వరరావు, కార్యదర్శిగా యస్. స్వామి సహాయకార్యదర్శిగా డి. ప్రేమ్ సుందర్ ఎన్నికైనారు. శ్రీ యం. ఆర్. నాగేశ్వరరావు తమ పాఠశాల సంస్థకను అధ్యక్షుల వారికి బహూకరించారు.

మేయర్ ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

మేయర్ పదవినుంచి వైదొలగుతున్న మాజీ మేయర్ శ్రీ దుసాజ్ మాట్లాడుతూ మేయర్ అధికారాలు పెంచుతూ మున్సిపల్ చట్టాన్ని సవరించాలని సూచించారు. కార్పొరేషన్ నిత్యవ్యవహారాలలో మేయర్ అనవసరముగా మేయర్ అధికారుల విస్తృతపరచే విషయంలో తగు సూచనలు చేసేందుకు కమిటీని నియమించాలని సూచించారు

విస్తృత హైదరాబాదు కార్పొరేషన్ వార్షిక ఆదాయం రు. 154 లక్షలు కార్పొరేషను ఆదాయం పెరగాలంటే పద్యుచ్చక్తి రోడ్డు రవాణా లాంటి లాభసాటి వ్యాపారాలన్నీ కార్పొరేషన్ పరం కావాలని శ్రీ దుసాజ్ సూచించారు. సికిందరాబాద్ కంటోన్మెంటు ప్రాంతాన్ని కూడా కార్పొరేషన్ పరిధిలోకి తీసుకునేటట్టే విషయం ఆలోచించాలన్నారు

హౌసింగ్ బోర్డు, ఉస్మానియా జనరల్ రైల్వే సలహాసంఘం పారిశ్రామిక సలహామండలిలాంటి అనేక సంస్థలలో కార్పొరేషన్‌కు ప్రాతినిధ్యం వుండాలనీ శ్రీ దుసాజ్ సూచించారు.

కొత్తమేయర్ పరిచయం

హైదరాబాదు. ఆగస్టు 23

కొత్తగా మేయర్‌గా ఎన్నికైన శ్రీ రామమూర్తి నాయుడు హైదరాబాదులో 1920 లో పేదకుటుంబంలో జన్మించారు శ్రమించి ఉత్సాహంతో ముందుకుసాగి న్యాయవాది అయ్యారు.

యువకుడుగా వున్నప్పుడే అయన తదుపు మాసేని యువజనోద్యమంలో పాల్గొన్నారు 1938 లో ఉద్యమ నాయకులయ్యారు చాలాకాలంవరకు రాష్ట్ర కాంగ్రెస్‌లో ప్రముఖపాత్ర వహిస్తూ వచ్చారు.అనేకసార్లు నిర్బంధంలో ఉన్నారు.

కాంగ్రెస్‌లో నెలకొనివున్న ముఠాతత్వాలు, అధికార దాహం అంటే విసుగుచెంది సోషలిస్టు పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షులయ్యారు.

18 నెలల క్రితమే అయన తిరిగి కాంగ్రెస్‌లో చేరారు.

డిప్యూటీమేయర్ పరిచయం

హైదరాబాదు, ఆగస్టు 23

డిప్యూటీమేయర్‌గా ఎన్నికైన శ్రీ ఎమ్ వెంకటేశం, కోటయ్యవీధి-పయ్యడ్ అబు లావీధి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు వీరు 1922 ఆగస్టు 15న జన్మించారు కాంగ్రెస్ పార్టికి చెందినవారు. మండల కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు పిన్నవయస్సులోనే శ్రీ వెంకటేశం ప్రజాహిత కార్యకలాపాలలో పాల్గొనడం ప్రారంభించారు 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంలో కాంగ్రెస్‌లో చేరారు.

ముగ్గురు దొంగల అరెస్టు

హైదరాబాదు, ఆగస్టు 22

ఇద్దరు మహారాష్ట్ర మాజీసైనికులు లింగప్ప అనే తెలంగాణావ్యక్తికలసి గత 16 వ తేదీ రాత్రి చార్మినార్ వద్ద ఒక మార్వాడీ యింట్లో దొంగతనం చేశారనే అరోపణపై వారు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి దొంగసొత్తును స్వాధీన పరచుకున్నారు.

తెలంగాణాలోని అప్పర్ సబార్డినేట్లు

మంత్రి అల్లూరికి మెమోరాండం

హైదరాబాద్, ఆగస్టు 23

తెలంగాణా అప్పర్ సబార్డినేట్స్ ఉద్యోగ పరిస్థితులను, సీనియారిటీ లనుమ క్రమపరచేయరాదని కోరుతూ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం తరపున ఒక మెమోరాండంను పబ్లిక్ వర్క్స్ మంత్రికి సమర్పించారు. తెలంగాణాలో 10 సంవత్సరాల సర్వీస్‌వున్న అప్పర్ సబార్డినేట్సును అసిస్టెంట్ ఇంజనీర్లుగా నియమించడానికి వీలున్నదికానీ మే నెలలో అసెంబ్లీ వర్షాల సమయంలో 15 సంవత్సరాల సర్వీసువుంటే తప్ప వారిని అసిస్టెంట్ ఇంజనీర్లుగా నియమించడం జరగదని మంత్రి అల్లూరి తెల్పారు.

దానిపై తెలంగాణా అచారమును తొలగించరాదనికోరుతూ యీ మెమోరాండం సమర్పించారు.

తూర్పుజర్మనీ చర్యలకు మిత్ర దేశాల ప్రతీకార చర్యలు

—:(o):—

100 మీటర్ల సరిహద్దుప్రాంతం గస్తీకి ఏర్పాటు

బెర్లిన్ ఆగస్టు 23

పశ్చిమ ప్రాంతాల సంరక్షణ నిమిత్తం మిత్రదేశాల (ఫ్రాన్సు అమెరికా బ్రిటన్) సైనికబలగాలను పశ్చిమబెర్లిన్‌లో వివిధప్రాంతాలలో సమీకరించి వుంచారని మిత్రదేశాల ప్రతినిధి వెల్లడించారు

సరిహద్దు కటుబాట్లను తూర్పు జర్మనీ తివ్రతరం చేయడంతో మిత్రదేశాల సైనిక బలగాల విశేష దీర్ఘకరణ జరగాలని బెర్లిన్‌లోని పశ్చిమదేశాల సేనాధిపతులు ఉత్తర్వులు జారీచేశారని ఆ ప్రతినిధి తెలియజేశారు

100 మీటర్ల ప్రాంతాన్ని మిత్రదేశాల సైనిక బలగాలు గస్తీకాస్తూ వస్తుంటాయి

తూర్పు-పశ్చిమ బెర్లిన్ సరిహద్దు ప్రాంతానికి సాయుధ శకటాలను అమెరికా సైనికదళం పంపించిందని అమెరికా ప్రతినిధి ఒకరు ప్రకటించారు

కేశవ మెమోరియల్ పాఠశాల ఉపాధ్యాయసంఘం

—:(o):—

పండిత గంగారాంచే ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 23

కేశవమెమోరియల్ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సంఘానికి పండిత గంగారాం యీ నెల 21 న ప్రారంభోత్సవం చేశారు.

పాఠశాల సభ్యులు, కేశవమెమోరియల్ బాలికోన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల సభ్యులు యీ సందర్భంలో జరిగిన సభకు హాజరైనారు

ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె.వి సులకర్ణి అతిథులకు స్వాగతం చెప్పారు.

పశ్చిమ ప్రాంతీయ మండల సమావేశం

బొంబాయిలో సెప్టెంబర్ 11 న

న్యూఢిల్లీ ఆగస్టు 23

బొంబాయి రాష్ట్ర విశ్రాంతవాంతరం ప్రస్తావనమంగా పశ్చిమ మండల సమావేశం బొంబాయిలో సెప్టెంబరు 11 న జరుగుతుంది.

దేశీయాంగశాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. పశ్చిమ మండలంలో సభ్యులుగా పూర్వం బొంబాయి, మైసూర్‌లు మాత్రమే వుండేవి ఇప్పుడు మహారాష్ట్ర, గుజరాత్‌లు కూడా సభ్యులుగా వున్నాయి.

దక్షిణ మండల సమావేశం ఇప్పుడు బెంగుళూరులో సెప్టెంబర్ 24 న జరుగుతుంది. దక్షిణ మండలంలో సభ్యులుగా ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూర్ లున్నాయి.

కంటోన్మెంట్ వరదబాధిత సహాయక సంఘం

సికిందరాబాద్ ఆగస్టు 23

శ్రీమతి సరోజిని పులారెడి అధ్యక్షతన సికిందరాబాదు కంటోన్మెంటు ప్రాంతపు వరద బాధితుల సహాయక సంఘం అటీటల సమావేశమయింది

వరదబాధితుల సహాయార్థం ఈ ప్రాంతంలో విరాళాలు వసూలు చెయ్యాలనీ, కొంత మొతం వసూలైన అనంతరం పేదింగుల్కాంకు అక్కౌంటు ప్రారంభించాలనీ, ఆగస్టు, 27 న ఉదయం 9 గంటల 30నిలకు బోయిన పల్లి కామేశ్వరీ బజారు, జ్యోతి గ్రంథాలయంలో సమావేశమై పూర్తి కార్యక్రమాన్ని రూపొందించాలనీ నిశ్చయించారు.

రు. 5 లు అపైన విరాలాలిచ్చే వారికి రసీదులు కూడా ఇస్తారట.

ఈ సంఘ కార్యాలయం బోయిన పల్లి ఒకటవ నెంబరు బంగళాలో వున్నది. ఫోన్ నెం. 74292.

సంఘ కార్యదర్శి శ్రీ జి యం అంజయ్య సందర్శనమర్పణ చేశారు.

విదేశాలకు భారతీయ రైలుపెట్టెల ఎగుమతి

రాజ్యసభలో రైల్వేల ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 23

రైల్వేల ప్రతినిధులు, ప్రభుత్వ వాణిజ్య సమాఖ్య ప్రతినిధులు పాకిస్తాన్, సింహళం అరెంటినా దేశాలను సందర్శించారనీ భారతదేశంలో తయారయిన రైలుపెట్టెలను ఆ దేశాలకు ఎగుమతిచేయడానికి మంచి అవకాశాలున్నాయి అని వారు నివేదించారనీ రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్ వి రామస్వామి రాజ్యసభ సభ్యులకు తెలియజేశారు.

తిరుమల యాత్రీకులకు విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 23

1961 సెప్టెంబరు 12వ తేదినుంచి 21వ తేదివరకు తిరుమలలో శ్రీవేంకటేశ్వర బ్రహ్మోత్సవాలుజరుగుతుంది సెప్టెంబరు 17వ తేది 30వ తేదిలు ప్రశస్తమైనవి నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో కలరా వ్యాపించివున్నందున తిరుమలవెళ్ళే యాత్రీకులు వారంరోజులు ముందుగా కలరా టీకాలు వేసుకోవలని విజ్ఞప్తి. టీకాలు వేయించుకొన్నట్టు ధృవపత్రాలలేని వారికి మార్గమధ్యలోగాని తిరుపతి తిరుమలలోగాని నిర్బంధంగాటీకాలు వేయబడతాయి.

జాపనీస్ జాలరి పడవల స్వాధీనం

రష్యన్ గస్తీ నౌకల చర్య

టోక్యో, ఆగస్టు 23

జపాన్‌కు చెందిన 13 జాలరుల పడవలను కాయిగారా ద్వీపం వద్ద రష్యాకు చెందిన మూడు గస్తీనౌకలు స్వాధీనం చేసుకున్నాయని జపాన్ అధికారులు ప్రకటించారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి రోజున సెలవు

ఉత్సవ సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 23

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక దినమైన డిసెంబరు 15 ను సెలవు దినంగా ప్రకటించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతి ఉత్సవ సంఘం హైదరాబాదు శాఖవారు తమ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య నివాస గృహంలో జరిగింది.

పదివాలయ తరవత నిర్మాణం జరిగే బేగంపేటకు పొట్టి శ్రీరాములు నగర్‌గా నామకరణం చేయాలని వీరు కోరారు.

ఈ సంవత్సరం సంబరం 1 నుంచి 63 వార్డు, 16 వరకూ పొట్టి శ్రీరాములు ఉత్సవాలు జిల్లా స్థాయిలో జరగాలని మరో తీర్మానం చేశారు.

పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర స్మారక సంచికలను ప్రచురించడానికి, వీరి జీవిత చరిత్ర రచించిన వారికి పారితోషిక నివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 10 వేలు మంజూరు చేసింది.

ఈ కార్యక్రమ నిర్వహణకు శ్రీ కె ఎస్. గుప్తాతో ఒక ఉపసంఘం ఏర్పాటయింది.

బొగ్గుపంపిణీ పై కొత్త పథకం

వర్తకుల విరసన

రూర్కెలా, ఆగస్టు 23

బొగ్గు కంట్రోలరు, బొగ్గు పంపిణీ విషయంలో ప్రతిపాదించిన క్రొత్త పథకాన్ని వ్యతిరేకిస్తూ బొగ్గు వర్తకుల సంఘానికి చెందిన 75 మంది సభ్యులు ఇందనాల మంత్రికి ఒక తంతిని పంపించారు.

ఈ కొత్త పథకం మధ్య దళాలను పూర్తిగా నిర్మూలించి కేవలం ఉన్నదన్నారు వారు సెప్టెంబరు 1 నుంచీ యీ కొత్త పథకం అమలవుతుంది.

తిరుగుబాటుదార్లతో ఫిజీ ఉత్తర ప్రత్యుత్తరాలు

లోకసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

నాగా తిరుగుబాటుదార్లతో ఏర్పడ ఉత్తర ప్రత్యుత్తరాలను అడ్డుకుంటూ వుండడం సంతోషమేనని కాని ప్రత్యేక్షానికి ఈ విషయమై నిరుత్సాహపడవలసిరావచ్చునేమో అందులేదనీ శ్రీ నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు

ఫిజీ ప్రాంతపు ఒక ఉత్తరాన్ని తిరుగుబాటుదార ఉనికిమంచి జాతీయతకు దళాలవారు స్వాధీనపర్చుకొన్నారనీ ప్రధాని తెలియజేశారు.

హైదరాబాదు, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ ముదుల వ్యాపారుల సంఘంవారు వరద బాధితుల సహాయ నిధికి రు 464 లు విరాళం చేశారు.

సెలక్టు కమిటీ సమావేశం రద్దు

హైదరాబాద్, ఆగస్టు 23

ఆగస్టు 28వ తేదీన ఉదయం 10-30గంటలకు హైదరాబాదు శాసన సభాభవనంలోని కమిటీ హాలులో 1956 ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతి బిల్లును చర్చించేందుకు జరిగే సంయుక్త సెలక్టుకమిటీ సమావేశాన్ని రద్దుచేశారు.

అసభ్య సినిమా పోస్టర్లు

నిషేధించే విషయం పరిశీలనలో ఉన్నట్లు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

అసభ్య సినిమా పోస్టర్లను నిషేధించే విషయం ఇంకా పరిశీలనలోనే ఉన్నట్లు ఉపమంత్రి శ్రీ పెత్వాట్ అల్వా నేడు లోకసభలో చెప్పింది.

భోపాల్, ఇండోర్ వైద్య విద్యార్థులసమ్మె

భోపాల్, ఆగస్టు 23

వైద్య పట్టభద్రులు అరవంగా అదు నెలల శిక్షణ పొందాలనే నిబంధనను. ఈ సంవత్సరం కృతార్థులైన విద్యార్థులకు వర్తింప చేయకూడదని కోరుతూ సమ్మె చేస్తున్న విద్యార్థుల పట్ల సానుభూతిగా భోపా

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్: (4255)

బుధవారం, 23-8-1961

100 కిలో (గాముల తూకంలో

పన్నబియ్యం	67-00	78.00
ముతక బిః	57.00	58 00
అక్కుళ్ళు	59 00	61-50
19 వెంబరు బిః	58.00	62-00
24 నెం. బిః	50.00	51 00
యస్.టి.టి. బిః	65-00	67-00
కమమ బిః	60-00	61-00
డి. బి.	62-00	68-00
టి. 12 బిః	61-00	62-00
తెల్ల జొన్నలు	34-50	39 00
తట్టి జొన్నలు	25-50	35 50
పచ్చ జొః	32.50	33.50
పసుపు	117-00	121-00
కందులు	40-00	43 50
ఎర్ర కందులు	35 00	37.00
పెసలు	35.00	39 50
మినుములు	50-00	54 00
బంగలు	—	—
పెసగలు	44.00	47-50
ఉలవలు	34 50	35 00
బర్లం	28.00	36.00
మిర్చి	95.00	130.00
వింతవంతు	65.00	68.00
ఉలిగడ్డ	33 00	36 00
గోధుమ	55.00	62.00
ముక్క గోధుమ	58 00	59.00
నువులు	45 50	48 00
నువ్వులు	120.00	150 00
ఇలాచిపలుకు	88 00	88.00
„ పెద్దది	115 00	118-00
అముదాలు	65-00	66 00
పత్తిగింజలు	26 00	36 25
మానె 10 కి.గ్రా	21 50	—
పెద కందిపప్పు	58 00	61-00
చిన్నకందిపప్పు	52-00	58 50
మినప పప్పు	74-00	75 00
పెసరపప్పు	57-00	58 00
పెసగ పప్పు	55 00	55.00
శిరిశెనగపప్పు	54.00	58.00
బంకపప్పు	41.00	42.00
కేసరులు	70.00	80.00
జాతికాయ	75.00	—

బుధ కూరయ్య నారాయణ

ఇడి బంగారం ఫగలవర్తకులు

సిద్దిపేట బజార్

(ఫోన్: 3260)

తీపాకు బంగారం	143-75
కిపాన్ మార్కు బిళ్ళ	144 00
పెంది పంచ తులాలకు	286-50
„ తు 1 కి	2-40
పవరన	94-00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, ఆగస్టు 23

బలియన్:

పెంది రేటి	204.00
వాయిదా	204 00
బంగారం రేటి	123 35
వాయిదా	122 10
సవరన్	94 25

(వత్తి రేటి (క్వింటల్‌ధర)

బెంగాల్ దేశీ రు.	229.00 263.00
ధోలేరా	213.00 219 00
బరిల్లా	229-00 256.00
విజయాబోచ్	259-00 293-00

విదేశీ

కార్నాక్	1625.00 1950.00
సూడాన్	1400.00 1795.00

మానెగింజలు (వాయిదా)

అముదాలు (పె)	170 50
(మా)	170 37
అవిశె (పె)	40 31
(వత్తి గింజలు (పె)	94-00

మానె గింజలు (రేటి)

వేరుపెనగ పెద్దవి	50-00
„ (నిజాం)	52-00
కోరమాండల్	53-62
అవిశె (పెద్దవి)	40 00
(చిన్నవి)	38-25
ఆముదాలు (మదాసు)	34 50
(పెద్దవి)	33 50
వేరుశనగ మానె„ (రేటి)	21 60
అవిపెమానె (రేటి)	18 25
ఆముదం మొదటి పట్టు	15 90
రెండవ రకం	15.20
కొబ్బరి మానె	24.50
కర్పూరం (రేటి)	21-25
లవంగాలు („)	380-00
మిరియాలు („)	215.00
పాదరసం („)	2600.00
రాగి (తుక్కు)	220-00
సీసం	73.00
తుత్తునాగం	161-00
తగరం	169-00
150 డి ఇటలీ	18-73
120 డి „	197 4
150 డి జపాను	22-04

నైరోబీకి ఇందిర రాక

విమానాశ్రయంలో ఘన స్వాగతం

నైరోబి, ఆగస్టు 23

భూర్పు ఆఫ్రికాలో పక్షం రోజులు సౌహార్ద పర్యటన కోసం బయలుదేరిన శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో ఈమెకు భారత కమిషనర్ బహదూర్ సింగ్‌తోసహా, కెన్యా శాసనసభ్యులు, పరిశ్రమల మంత్రి ములిరో స్వాగత మిచ్చారు.

విమానాశ్రయానికి అక్కడి భారతీయులందరూ వచ్చారు.

ఆఫ్రికా వాసుల అభివృద్ధి మీద భారతీయులు అనక్తితో ఉన్నారని ఆమె అన్నారు. రేపు శనివారం ఆమె ఉగాండా వెడతారు.

ఆకాశవాణి

శుక్రవారం 25-8-61

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6.30* మంగళప్రభాత్, 6.35 భక్తిరంజని: అన్నపూర్ణాప్రకం 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7-15 వి. అర్ ధనం 7-40 గాంధీకథ 8.00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీతకీర్తన 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-50 శ్రీ సంపార్ (హిందీ) 1-30 ఈద్-ఇ-మిలాద్ ప్రసంగము (తెలుగు) 1-40 శాస్త్రీయ సంగీత 1 50 తెలుగులో వార్తలు 2 00 బాలకృష్ణరావ్ తుల్సీ 2-10 ఉర్దూలో వార్తలు 2.20 బాలకృష్ణరావ్ తుల్సీ అయ్యర్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కార్యక్రమము 6.00 తెలుగులో వార్తలు 7-15 గ్రామీణ కథ 7.30 కర్నాటక సంగీత కచేరి (మద్రాస్‌నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 దృశ్యదానం నాటిక 10-45 సుగమ్ సంగీత 10-00 హసన్ మహమ్మద్ కాష్ఠతరంగ్ 10-10 బాలకృష్ణరావ్‌తుల్సీ 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6 30 హైదరాబాద్ ఎ వలె 15 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 00 వి అర్ ధనం 1-30 హైదరాబాద్ ఎ వలె 2.00 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 హైదరాబాద్ ఎ వలె 9-15 లలిత సంగీత్ 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన,

ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం 6-35 భక్తిరంజని, (హైదరాబాద్‌నుండి రిలే) 6-56 ప్రసార విశేషాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 హైదరాబాద్ వలె, 7-40 గాంధీకథ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మైసూర్ వి. దొరస్వామి, 1-30 ఈద్-ఇ-మిలాద్ (హైదరాబాదునుండి రిలే), 1-40 జలతరంగ్, 1-50 తెలుగులో వార్తలు, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వ్యాకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్నాటక సంగీత కచేరి (హైదరాబాద్‌నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 త్యాగరాజకృతి సమాస్యాయం, 9-30 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9-45 మధుర మణి అయ్యర్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

Printed by K R. Pattabhiram B.A. at the "Deccan Chronicle Press 36. Sarojini Devi Road Secunderabad and published by K R. Nandagopal L M E E for the Proprietors. Editor: P. Nageshwara Rao.



ప్రధాని నెహ్రూ ఇటీవల కాశ్మీర్ వెళ్ళినప్పుడు సుమారు రెండు లక్షలమంది ప్రజలు ఆయనకు మనస్వాగత మిచ్చారు. పై చిత్రంలో ప్రధాని కారులో వెడుతున్న దృశ్యం. క్రింది చిత్రంలో ప్రధానిని వడవలో ఊరేగిస్తున్న దృశ్యం.

షరతులు విధించకపోతే చర్చలకు సిద్ధమే

ఫతేసింగ్‌కు ప్రధానినెహ్రూ నుంచి మరొకలేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ముందుగా రేషరతూ పెట్టకుండావుండేటట్టయితే, ఏఅంశ మీద నైనా తాము చర్చలకు సిద్ధమేనని భారత ప్రధాని నెహ్రూ నేడు సంత్ ఫతేసింగ్‌కు వ్రాసిన లేఖలో ఉల్లేఖించినట్లు తెలుస్తున్నది.

నేటిఉదయం లేఖ శ్రీ ఫతేసింగ్‌కు అందజేయటం జరిగింది. గత 10 నుండి నేటివరకూ ప్రధాని నెహ్రూ, మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్‌ల మధ్య కొనసాగిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నిటినీనేడుపార్లమెంట్ ముందు ఉంచటం జరిగింది.

ప్రధాని నేటిలేఖలో యిలా వున్నట్లుగా తెలుస్తోంది. తాము చర్చలకు ఎల్లప్పుడూ సిద్ధమేనని, స్వేచ్ఛగా సంప్రతింపులు జరుపుకోవచ్చునని, అయితే సంత్ ఫతేసింగ్ ముందుగా ఏవైనా షరతులు పెట్టేటయితే స్వేచ్ఛా వాతావరణం కలుషితమయ్యే అవకాశంవున్నందున ఆ విధానానికి తాము ప్రతికూలులమని ప్రధాని నెహ్రూ వివరించారట.

ఆ లేఖలో యింకా యింకా వున్నది. "మీకు స్వేచ్ఛ వున్నది. నిర్భయంగా నీవు యిక్కడికి వచ్చి సంభాషణల అనంతరం గుడ్డుద్వారా తిరిగి వెళ్ళవచ్చును. మిమ్మల్ని అరెస్టు చేయటం సంభవిస్తుందనే ఈ అనుమానం యిదివరలో మీకు కల్గకుండా, అంతిమ క్షణంలో ఎందుకు తోచిందో నా కర్థం కావటం లేదు."

"పౌర హక్కుల విషయంలో కొన్ని నిర్బంధాలు విధించటం విషయం మీరు వ్రస్తావించారు. శాంతి భద్రతలకు భంగం కల్గకుండా వుండేందుకే అలాటి నిర్బంధాలు విధించటం జరిగింది. వ్రశాంత పరిస్థితి ఏర్పడగానే ఈ నిర్బంధాలు సడలించటం సంభవం."

ఈ లేఖను అమృతసర్ డిప్యూటీ కమిషనర్ సంత్ ఫతేసింగ్‌కు అందజేశారట.

జోమో కెన్యాటాకు నెహ్రూ ఆహ్వానం

నైరోబి, ఆగస్టు, 23

ఆఫ్రికా జాతీయోద్యమ నాయకుడు జోమో కెన్యాటాను భారతదేశం సందర్శించ వలసిందిగా ప్రధానినెహ్రూ పంపిన ఆహ్వానం తెచ్చానని శ్రీమతి ఇందిర ఇక్కడ తెలిపారు.

నుల్లోస్‌బజార్‌లో గత సోమవారంనాడు రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి "మోహన్ రేడియోస్ అండ్ టోటో గుడ్స్"కు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. మంత్రితోపాటు దుకాణం యజమాని అవిదూర్ రాలీనుకూడా పై చిత్రంలో చూడవచ్చు

రామేశ్వరానంద్‌కు ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

మాస్టర్ తారాసింగ్‌కు వ్యతిరేకంగా గత ఏడు రోజులనుంచి నిరాహారదీక్ష కొనసాగిస్తున్న పంజాబ్ హిందీ రక్షణసమితి అధ్యక్షుడు స్వామి రామేశ్వరానంద్‌కు ప్రధాని నెహ్రూవద్దనుంచి ఈ రోజు ఉదయం ఒక లేఖ చేరినది.

శ్రీ నెహ్రూ హిందీలో వ్రాసిన ఈ లేఖను ఒక ప్రత్యేకదూత ఆర్య సమాజ్ దీవాన్ హాలులో నిరశనదీక్ష కొనసాగిస్తున్న స్వామీజీకి అందజేశారు.

లేఖలోని అంశాలనువెల్లడించటం లేదు. ఈ లేఖకు పంజాబ్ హిందీ రక్షణసమితి ప్రధానకార్యదర్శి ఈరోజు సాయంకాలమే ప్రధానికి సమాధానం పంపవచ్చునని తెలుస్తున్నది.

తారాసింగ్ ఆరోగ్యం సంతృప్తికరం

అమృత్‌సర్, ఆగస్టు 23

అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ నిరశన దీక్షతో తొమ్మిదవ రోజున నేడు ఆయన ఆరోగ్యం మొత్తం మీద సంతృప్తికరంగానే ఉన్నది. అయితే ఆయన నేడు మరింత బలహీనంగా ఉన్నారు.

ఈ రోజు ఉదయం ఆయనను పరీక్షించిన డాక్టర్ బృందం ఆయన మూత్రంలో అల్బుమిన్ కానవచ్చినట్టు వైద్య వ్రకటనలో వెల్లడించారు. గత రాత్రి ఆయన మధ్య మధ్య మేల్కొంటూ మొత్తంమీద నాలుగు గంటలపాటు నిద్రపోయారు.

శాస్త్రితో తిరిగిపాటియాలా మహారాజా చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పాటియాలా మహారాజు పండిత జవహర్‌లాల్ నెహ్రూ, భారత, దేశీయ వ్యవహారాల మంత్రిని కలిసి పంజాబీ సమస్యపై విస్తృతంగా చర్చించారు.

అమృతసర్ వెళ్ళినప్పుడు పాటియాలా రాజప్రతినిధి వర్గంతో కూడా వారు చర్చలు జరిపారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిని కూడా వీరు కలిశారు.

సిద్దిపేటబ్రాకులో రూపాయి పొదుపుఉద్యమం

సిద్దిపేట, ఆగస్టు 22

సిద్దిపేట బ్రాకుకు చెందిన తోర్నాల్ పోడవు గ్రామాలలో "రూ పాయి పొదుపు ఉద్యమం" పథకాన్ని శ్రీ పి. వి. రాజేశ్వరరావు ప్రారంభించారు జిల్లా కలెక్టరు శ్రీ కపూర్ యీ పథకం వల్ల యే జనాలకు వివరించారు.

ఫ్రాన్స్‌మొండితనంవల్ల సమితి ఉనికికే ముప్పు

—:(o):—

బిజెరాపై చర్చ సమయంలో బర్మా ప్రతినిధి హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి ఆగస్టు 23

అల్జీరియా, సహారా ఎడారిలో అణ్వస్త్ర పరీక్షల విషయాలోపలెనే ట్యూనీసియా వివాదం పట్ల గూడా సమితి నిర్ణయాలను యింకా ఫ్రాన్స్ నిర్లక్ష్యం చేయటం కొనసాగించే పక్షంలో ఐక్యరాజ్య సమితి పతనానికి ముహూర్తం అనన్నమయినటుగా ఏ సమితి మీద యితే ప్రపంచపు ఉజ్వల భవిష్యత్ ఆధారపడి వున్నటు అనేకులు భావిస్తున్నారో వారంతా నిరాశతో కుంగిపోవటం సభవిస్తుందనీ, ట్యూనీసియా వివాదంపై సమితి ఏర్పరచిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ బర్మా ప్రతినిధి శ్రీ యు థంట్ నిన్న హెచ్చరిక చేశారు.

ఫ్రాన్సుకు సంబంధించిన విషయాల్లోనూ, తదితర వలువివాదాస్పద ఘట్టాలలోనూ, సమితితో సహకరించవలసిందిగా ఫ్రాన్సుకు వీరు విజ్ఞప్తి చేశారు.

భద్రతాసంఘపు తీర్మానాలను యింతవరకూ ఒక్క ఫ్రాన్స్ మాత్రమే ఏటో చేయని సమయాల్లో నిర్లక్ష్యం చేసిన విషయం గమనార్హం అన్నారు బర్మా ప్రతినిధి.

"ట్యూనీషియా నుండి ఫ్రెంచి న్యాయులు వైదొలగాలి" అని గూడా వీరు ఉద్ఘాటించారు.

ఇరాక్ ప్రతినిధి శ్రీ అద్నాన్ పచాచీ మాట్లాడుతూ బిజెర్టా విషయంలో ఫ్రాన్స్ వర్తించిన తీర్పు న్యాయ బద్ధమైన ఆత్మరక్షణ చర్యగా పేర్కొనదగినది కాదనీ, ముందుగానే ఆలోచించి చేసిన పనియేననీ నిశిత విమర్శ గావించారు.

ఆఫ్రో ఏషియా దేశాల తీర్మానైనాన్ని ప్రతినిధులందరూ బలపరచి సమితి ప్రతిష్ఠను యినుమడింపజేయాలని సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ ఓమర్ లతీఫ్ సర్వులనూ అభ్యర్థించారు.

పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ అఫ్రిల్లా ఖాన్ తర్వాత మాట్లాడుతూ ఫ్రాన్స్ గనక భద్రతా సంఘ తీర్మానానికి అనుకూల్యత ప్రకటించే పక్షంలో ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు, మధ్యస్థిత్వం కొనసాగే అవకాశంవున్నదనీ, తద్వారా ట్యూనీషియా నుండి ఫ్రెంచి దళాలను పూర్తిగా ఉపసంహరించే గడువు నిర్ణయం సుసాధ్యం కాగలదనీ వ్యక్తీకరించారు

కాంగో ప్రతినిధులంతా ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేయగలరని ఆ రాజ్య ప్రతినిధి టిర్వైస్‌బిజ్జీ వెల్లడించారు.

ఇరాన్ ప్రతినిధి ప్రసంగానంతరం ఈ సమావేశం 20 గంటలపాటు వాయిదా పడింది.

రష్యాపై స్టీవెన్సన్ తీవ్ర విమర్శ

న్యూయార్క్, ఆగస్టు 23

సోవియట్ రష్యా ఎంత విస్తీర్ణమైన భూభాగాన్ని తమ వలసపాలన క్రిందకు రాబట్టుకొన్నదో, ట్యూనీషియాతో సహా అంతకంటె ఎక్కువ విస్తీర్ణం గల ప్రాంతాలకు ఫ్రాన్సు స్వాతంత్ర్యం యిచ్చింది అని పశ్చిమ దేశాల్లో సైనిక స్థావరాల వలకొల్పే విధానంపై మొన్న రష్యా చేసిన విమర్శకు సమితిలోని అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు.

ఐక్య రాజ్య సమితి బిజెర్టా వివాదాన్ని గూర్చి చర్చించేదుకువీర్పాటు చేసిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ రష్యా ప్రకటన "సిగ్గులేని తనాన్ని" ప్రదర్శిస్తున్నదని శ్రీ స్టీవెన్సన్ అన్నారు.

గత ప్రపంచ యుద్ధానంతరం నుండి నేటి వరకూ దాదాపు 16 సంవత్సరాలుగా సోవియట్ రష్యా దురాక్రమణ సైనిక దళాలు పోలండ్, తూర్పు జర్మనీ, హంగరీ, టిబెట్ అనేక దేశాల్లో యింకావున్న విషయాన్ని వీరు ఈ సందర్భంలో ఉటంకించారు.

అనేక దేశాల వారు రష్యా సైన్యాలు తమ ఖాళాగాల్లో వుండ

ఆర్. కె. నెహ్రూ బెల్గ్రేడ్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

బెల్‌గ్రేడ్‌లో జరిగే తటస్థ రాజ్యాల సమావేశానికి హాజరయ్యేనిమిత్తం విదేశీ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ. సంయుక్త కార్యదర్శి శ్రీ కోఎల్లో ఆగస్టు. 28 న బయలుదేరతారని తెలుస్తున్నది.

ఈ సమావేశానికి హాజరవటానికి ప్రధాని శ్రీ నెహ్రూ ఆగస్టు, 30 న బెల్‌గ్రేడ్‌కు బయలుదేరతారు ఆయనతో పాటు రక్షణ మంత్రి శ్రీ మీనన్ కూడా వెళ్తారట.

బరెల్లీ గూఢచారికి విదేశాలతో సంబంధంలేదు

ఉత్తర ప్రదేశ్ హోంమంత్రి ప్రకటన

లక్నో ఆగస్టు, 23

విదేశీ గూఢచారి అనే ఆరోపణపై బరెల్లీలో గత 17 న అరెస్టయిన వ్యక్తికి ఏ విదేశంతోనూ సంబంధం ఉన్నదనటానికి తగిన ఆధారాలేమీ లభించ లేదనీ, ఈ విషయంలో ఇంకా దర్యాప్తు జరుగుతున్నదనీ, అందువల్ల ఇప్పుడు ఆ విషయంపై ఏవిధమైన ప్రకటన చేయటం సమంజసం కాదనీ ఉత్తర ప్రదేశ్ హోంమంత్రి నిన్న విధాన సభలో అన్నారు.

నేషనల్ కెడెట్ కార్ప్స్

ఎన్ సి సి కెడెట్లను (1) టౌజర్స్ బాకిత్రిల్ 44 (2) పార్స్‌బాకి గ్రిల్-58. పర్స్ సెల్యూలర్ బాకి- 117 లను కుట్టి దుసులను ఇవ్వజానికై నిర్ణీత ఫారములపై సీలు వేసిన టెండర్లను 8-9-1961 తేదీ వరకు పశ్చిమ గోదావరీ జిల్లా భీమవరంలోనున్న 12 ఆంధ్ర బ్యాటరీ ఎన్ సి సి కమాండింగ్ అధికారుచే తీసుకోబడును టెండరు ఫారములను వీరి కార్యాలయం నుంచి రు 1/-చెల్లించి పొందవచ్చును (వాపసు ఇవ్వబడదు) ఈ టెండరు ఫారములకై మనిఆర్డరు 1-9-1961 తేదీ తర్వాత తీసుకోబడవు ప్రతి ఒక టెండరు తోను రు. 100/- ధరావతు చెల్లించాలి. టెండరు 8-9-1961 తేదీన ఉదయం 10 గంటలకు అధికార్ల బోర్డు సమక్షంలో తెరువబడును. DA-1513(2)/61

విజయవంతమైన 4వ సంయుక్తవారం!
ఏ. వి. ఎమ్. వారి

* ఛాయ *

అశోకరేఖ • మనీలేదత • నిరూపరాయ్ • నటిర్ హుస్సేన్ • మోహన్‌శోటి

ప్రభాత్ & ప్యారడైజ్

హైదరాబాద్ సికిందరాబాద్

3 ఆటలు: 2-45, 6-15, 9-30. 2 ఆటలు: 6-15, 9-30.

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ గలదు.

మరొక రెండు వారముల వరకు ఫ్రీపాసులు చెల్లనేరవు.

బహుమతి పత్రాలు

5వ పర్యాయం బహుమతుల నిర్ణయం

1961 సెప్టెంబరు 4వ తేదీ సోమవారం నాడు ఈ క్రింది 12 కేంద్రాలలోనూ, వాటికి ఎదురుగా సూచించిన వర్గాల ప్రకారం బహుమతుల నిర్ణయం (డ్రా) జరుగుతుంది.

కేంద్రం	రూ. 100/- విలువగలవి వర్గం:	రూ 5/- విలువగలవి వర్గం:
బొంబాయి	E,H,U మరియు V	AC,AH,AT మరియు AU
కలకత్తా	B,J,M మరియు Q	AD,AJ,AP మరియు AR
న్యూఢిల్లీ	C మరియు N	AG మరియు AQ
మద్రాస్	K,L,T మరియు W	AV,AW,AX,AY మరియు AZ
బెంగుళూరు	D	AN
నాగపూరు	F	AS
లక్నో	A	AF మరియు AK
పాట్నా	—	AB
హైదరాబాద్	G	AE
అహమ్మదాబాద్	R	AM
జయపూరు	—	AA
తిరువనంతపురం	—	A,L

ఆయా కేంద్రాలలో 'డ్రా' జరిగే స్థలం తరువాత ప్రకటింపబడుతుంది. ఈ 'డ్రా' బహిరంగముగా జరుగుతుంది. ప్రజలంతా వచ్చి దీనిని చూడవచ్చును. ఫలితాలను వెంటనే పత్రికలకు అందజేస్తారు.

ప్రముఖ వార్తా పత్రికల ద్వారా ఈ ఫలితాలను ప్రకటించే ఏర్పాటు చేస్తారు. బహుమతి పత్రాలను విక్రయించే కార్యాలయాలన్నిటిలోనూ బహుమతి పొందిన నంబరు పట్టిక ప్రదర్శింపబడుతుంది. కావలసిన వారికి 5 నయాపైసల ధరకు పట్టికను అమ్ముతారు.

మీ పూర్తి పేరు, చిరునామాఇస్తూ 'నేషనల్ సేవింగ్స్ కమిషనర్, పోస్ట్ బాక్స్ నం. 96 నాగపూర్' వారికి మనిఆర్డరు ద్వారా గాని, పోస్టల్ ఆర్డరు ద్వారా గాని, 1 రూ. 50 నయాపైసలు పంపిస్తే. కేవ 'డ్రా' ఫలితాల పట్టిక, ముందు ముందు 'డ్రా' జరిగినప్పుడల్లా వాటి ఫలితాల పట్టిక మీకు పంపుతారు.

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA. 61/311 (Telugu)